జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


### కంచె గచ్చిబౌలి భూములపై
## తక్షణమే నివేదిక పంపండి

- అటవీ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఆదేశం
- కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ, పర్యావరణ మంత్రిని కలిసిన తెలంగాణ ఎంపీలు
- రిపోర్ట్ వచ్చాక తగిన చర్యలు తీసుకుంటామని హామీ



ఢిల్లీ: హైదరాబాద్ కంచె గచ్చిబౌలి (హెచ్‌సీయూ) భూములపై తక్షణమే నివేదికను పంపాలని కేంద్ర అటవీ, మిగతా.. 3లో






## పిచ్చోళ్ల స్వర్గం!

కామెంట్



(మార్తి సుబ్రహ్మణ్యం)

ఐదేళ్లు ఆంధ్రను పాలించిన జగన్ జమానాలో రాష్ట్రం 'పిచ్చోళ్ల స్వర్గం'గా భాసిల్లింది. అంటే అనేక ప్రాంతాల్లో దేవాలయాలపై దాడులు జరిగాయి. దేవతా విగ్రహాలు ధ్వంసమయ్యాయి. దేవతావిగ్రహాల ముక్కు, చెవులు కోసివేయబడ్డాయి. స్వయంగా శ్రీరాముడి విగ్రహం తలనే నరికేశారు. రథం తగులబెట్టారు. ఆలయాలపై రాళ్లు వేశారు. ఆలయాల్లో మత మూత్రాలు విసర్జించబడ్డాయి. ఈ అరాచకాలపై ఆగ్రహించాల్సిన.. హిందుత్వంపై పొలిటికల్ పేటెంట్ ఉన్న బీజేపీ నవరంధ్రాలూ మూసుకుని,జగనన్నతో ఉన్న మొహమాటంతో, చేష్టలుడిగి చేతులుముడుచుకున్నప్పటికీ.. హిందూ సమాజం భగ్గుమంది. విగ్రహాలను అపవిత్రం చేసిన వారిని శిక్షించాలని రోడ్డెక్కింది. విశాఖ పొలిటికల్ స్వామి మినహా.. స్వాములు, పీఠాధిపతులు ధర్మాగ్రహం వ్యక్తం చేశారు.

భక్తుల ధర్మాగ్రహంతో హిందూ సమాజాన్ని దయతలచిన నాటి జగనన్న సర్కారు.. చాలా కష్టపడి.. శ్రమపడి.. బాధపడి.. అహోరాత్రులు అన్వేషించి ఎట్టకేలకూ 'నిందితులను పట్టుకుని హిందూధర్మాన్ని రక్షించారు'. బాగుంది. కానీ తీరా పోలీసుల ఆయాసం కమ్ ఉబ్బసంతో కూడిన విచారణలో, చివరాఖరకు తేలిందేమిటంటే.. సదరు నిందితులు పిచ్చోళ్లంట! అవును. ఇంకొంచెం తెలుగులో శుద్ధంగా చెప్పాలంటే మతిస్థిమితం లేనివాళ్లట!! ఇదంతా చేసింది ఆ దిమాక్ లేనోళ్లేనట!!!

అవును.వాళ్లంతా ఆకు-పువ్వుకు తేడా తెలియని అమాయకులట. నీళ్లు-లిక్కరుకు తేడా తెలియని వెర్రిబాగులోళ్లట. అన్నానికి-అశుద్ధానికి, పెళ్లికి-చావుకు తేడా తెలియని వెర్రి పుష్పాలట. గుళ్లను మాత్రమే పగలకొట్టే కొండెర్రిపువ్వులట. ఐదువేళ్లు చూపించి ఇవి ఎన్ని వేళ్లంటే.. 15 వేళ్లు అని చెప్పే స్వాతిముత్యం కమల్‌హాసన్లట. కాబట్టి..ఈ పిచ్చోళ్లకు ఆ దేవాలయాలపై దాడితో సంబంధం లేదని చావుకబురు చల్లగా చెప్పి, ఖాకీసార్లు కేసు మూసేశారు. జగన్ జమానాలో ఐదేళ్ల పాటు.. హిందువులంతా మీడియాలో చూసిన చిత్రవిచిత్ర విన్యాసాలే ఇవి!



అదేదో సినిమాలో రావుగోపాల్రావు చెప్పినట్లు.. దీని తస్సారవ్వలబొడ్డు.. ఈ పిచ్చోళ్లంతా ఏదో మిగతా.. 2లో






## పేదల కోసం సంపద సృష్టిస్తాం

- పేదరికం నిర్మూలనకే పీ4
- బటన్లు నొక్కామంటున్నారు.. వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం
- అనవసర విమర్శలు చేసే వారిని ప్రజలు నిలదీయాలి
- ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ - స్కూళ్లు తెరిచే నాటికి నియామకాలు పూర్తి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పర్చూరు నియోజకవర్గం, కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత

బాపట్ల జిల్లా,మహానాడు: సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

### వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం

బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే. బెదిరించినా భయపడకుండా మిగతా.. 8లో

### సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి

- సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి
- టెస్టుల పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదు
- వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్‌లో ఎన్ఎంసీ ప్రకారం ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి
- నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులకు అభినందనలు
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్




6 లో



### 400 ఎకరాల భూమి సెంట్రల్ యూనివర్సిటీది కాదు

- ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా సమకూర్చాం
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం గుంజుకోలేదు
- కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదు
- పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత పాలకులు ఈ భూమిని కాపాడే విషయాన్ని గాలికొదిలేశారు
- ప్రజలకు సంపద సృష్టించడానికి ఈ భూమిని టీజీఐఐసీకి అప్పగించాం
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రజా ప్రభుత్వం గుంజు కోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న మిగతా.. 3లో






### వక్ఫ్ బిల్లుపై ముస్లింల వైపు టీడీపీ

(కృష్ణ)

వక్ఫ్ బిల్లుపై ముస్లిం సమాజం పక్షాన నిలిచిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ముస్లిం మైనారిటీల హక్కుల పరిరక్షణకు టీడీపీ చేస్తున్న నిరంతర కృషికి ఈ వక్ఫ్ బిల్లులో ఆమోదించిన సవరణలు ఒక నిదర్శనం.

1. ముస్లిం సమాజం మనోభావాలను గౌరవిస్తూ, వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరగాలని, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.
2. టీడీపీ డిమాండ్‌కు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, జగదాంబికా పాల్ అధ్యక్షతన 31 మంది సభ్యులతో జేపీసీని ఏర్పాటు చేసింది. ఈ జేపీసీలో తెలుగు రాష్ట్రాల ప్రతినిధులుగా తెలంగాణ నుండి అసదుద్దీన్ ఒవైసీ (ఏఐఎంఐఎం), డి. కె. అరుణ (బీజేపీ), ఆంధ్రప్రదేశ్ నుండి లావు శ్రీ కృష్ణ దేవరాయలు (టీడీపీ), విజయసాయి రెడ్డి (వైసీపీ) సభ్యులుగా ఉన్నారు.
3. ఈ కమిటీ వక్ఫ్ సంబంధిన 284 మందితో చర్చలు జరిపింది. ముంబై, అహ్మదాబాద్, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, మిగతా.. 3లో

### సీఐడీ సంజయ్ కుమార్‌కు సుప్రీం నోటీసులు




ఢిల్లీ: సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కుమార్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో సంజయ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

వాదనల సందర్భంగా సంజయ్ బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వ తరపు న్యాయవాది మిగతా.. 3లో



### జర్మనీ యువతిపై సామూహిక అత్యాచారం

9 లో



### దయ్యాలను బండి ఎక్కించుకున్న కుర్రాళ్లు

10 లో



- బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను దిగ్విజయం చేస్తాం
- వరంగల్లుకు అవకాశమిచ్చినందుకు పార్టీ అధినేతకు ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ శాఖ
- పార్టీ అధినేతతో సమావేశమైన వరంగల్ జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకులు

## రజతోత్సవ సభ ధూం ధాం చేస్తాం

హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాల సందర్భంలో జరుపుకుంటున్న రజతోత్సవ మహా సభ నిర్వహణ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు వరంగల్ జిల్లా పార్టీ అధినేత కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపింది.

ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ కు సంబందించి, వరంగల్ జిల్లా ముఖ్య నాయకులంతా కలిసివచ్చి ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్ గారి తో సమావేశమయ్యారు. సభా నిర్వహణకు సంబంధించి అధినేత నుంచి పలు సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామా రావు తో పాటు, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మిగతా.. 3లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, ఏప్రిల్ 2025 ‖

# వక్ఫ్ బిల్లుపై ముస్లింల వైపు టీడీపీ

మొదటి పేజీ తరువాయి..

గౌహతి, భువనేశ్వర్, పాట్నా, కోల్కతా, లక్నో వంటి నగరాల్లో సమావేశం అయ్యింది. మూడు అధ్యయన పర్యటనలు చేసింది. వక్ఫ్ బోర్డులు, ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్ల అభిప్రాయాలను సేకరించింది.

4. జేపీసీ 38 సార్లు సమావేశమైంది. ఈ సమావేశాలకు అసదుద్దీన్ ఒవైసీ 14 సార్లు, డి.కె. అరుణ 12 సార్లు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు 11 సార్లు హజరయ్యారు. విజయసాయి రెడ్డి కేవలం 4 సమావేశాలకు మాత్రమే హాజరై, చివరి సమావేశానికి ముందే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.
5. ముస్లిం మైనారిటీల మనోభావాలను గౌరవిస్తూ, వక్ఫ్ బిల్లుపై వారి ఆందోళనలను తెలుసుకోవడానికి జీపీసీ సభ్యుడు లావు కృష్ణ దేవరాయలు దేశవ్యాప్తంగా విస్తృత సంప్రదింపులు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ని కలిసి, రాష్ట్రంలోని మైనారిటీ పెద్దలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.
6. వక్ఫ్ హెరీదా, కలెక్టర్ అధికారాలు, వక్ఫ్ బోర్డు నిర్మాణం, ట్రిబ్యునల్ అధికారాలు వంటి కీలక అంశాలపై ముస్లిం మైనారిటీల ఆందోళనలను, మనోభావాలను లావు శ్రీ కృష్ణ దేవరాయలు జేపీసీ దృష్టికి తీసుకువెళ్లారు.
7. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రతినిధులతో కూడిన ఒక అధికారిక కమిటీని ఏర్పాటు చేసి, జేపీసీని కలిసి రాష్ట్రం తరపున పలు ముఖ్యమైన సవరణలను ప్రతిపాదించారు. జేపీసీ సభ్యులు గంటకు పైగా ముస్లిం పెద్దల అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు.
8. దేశవ్యాప్తంగా జేపీసీకి మొత్తం 44 సవరణలు రాగా, వాటిలో 14 సవరణలను జేపీసీ ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నియమించిన కమిటీ ప్రతిపాదించిన 5 సవరణలను జేపీసీ ఆమోదించడం తెలుగుదేశం పార్టీ కృషికి తార్కాణం.
9. తెలుగు రాష్ట్రాల తరపున జేపీసీలో ప్రాతినిధ్యం వహించే అవకాశం వైసీపీకి వచ్చినా.. ముస్లింల అభిప్రాయాలను వినడానికి కూడా జగన్ ఇష్టపడలేదు.
భయంతో, యలహంకలో తలదాచుకున్నారు.
10. జేపీసీ సమావేశాలకు డుమ్మా కొడుతూ.. చివరి జేపీసీ సమావేశానికి ముందే విజయసాయి రెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, ముస్లిం సమాజానికి ద్రోహం చేశారు.

ఈ మొత్తం వ్యవహారంలో, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల పక్షాన నిలబడి, వారి హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేసింది. ముస్లిం సమాజం పట్ల టీడీపీకి ఉన్న నిబద్ధతను ఇది నిదర్శనం.

ఢిల్లి బయలుదేరిన వెళ్ళిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బిర్ల ఐలయ్య,వాకిటి శ్రీహరి ,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రకాష్ గౌడ్, ఈర్లపల్లి శంకరయ్య తదితర నేతలు



# పిచ్చోళ్ల స్వర్గం!

మొదటి పేజీ తరువాయి..

కూడబలుక్కున్నట్లు గుళ్లపైనే దాడులు చేస్తారేమిటో మరి? దాడులకు గురైన దేవాలయాలు ఉన్న ప్రాంతాల్లోనే చర్చిలు, మసీదులు కూడా ఉంటాయి. కానీ ఈ పిచ్చోళ్లకు పాపం దేవాలయాలపైనే మోజెందుకో అర్థం కాదు. ఈ పిచ్చోళ్ల బ్యాచ్ ఇప్పటిదాకా ఒక్క మసీదుగానీ, ఒక్క చర్చి జోలికి గానీ వెళ్లిన దాఖలాలు లేవు. బహుశా.. పిచ్చోళ్లకు అవంటే భక్తేమో మరి? పోనీ వచ్చిన ఆ పిచ్చోళ్లు వెంటనే తమ పని తాము చేసుకుపోయారా అంటే అదీ లేదు. తీరి కూర్చుని అమ్మవారి విగ్రహం కళ్లు, కాళ్లు, మెడ.. దేని పార్టులు దాన్ని విడదీసి, అక్కడే 'ఒకటీ–రెండూ' కానిచ్చేసిన పిచ్చోన్మాదం! కానీ అక్కడున్న డబ్బులు ముట్టకోరు. ఎందుకంటే పిచ్చోళ్లు కదా? పిచ్చోళ్లకు డబ్బులతో ఏం పని బాసూ?! మన పిచ్చితప్పు!? అలా జగనన్న ఐదేళ్ల ఏలుబడిలో లెక్కలేనన్ని దేవాలయాల్లో విగ్రహాలు, పిచ్చోళ్లబారిన పడ్డాయి. ఆవిధంగా 'పిచ్చోళ్ల స్వర్గం' ముందుకెళ్లింది!



కూటమి సర్కారు వచ్చింది కాబట్టి, ఇక ఏపీలో పిచ్చోళ్ల స్వర్గం ఉండదని హిందు వులంతా నమ్మారు. ఎందుకంటే..అందులో సనాతన ధర్మపరిరక్షకుడి అవతారమెత్తిన జనసేన దళపతి పవన్ కల్యాణ్‌తో పాటు.. హిందుత్వాన్ని హక్కుభుక్తం చేసుకున్న భాజపా కూడా, తెదేపా కూటమిలో ఉండ న్న ధైర్యమన్నమాట! హిందువులు– దేవాలయాలపై దాడి వంటి జమిలి విషయాల్లో, భాజపేయులు రాజకీయ మొహమాటంతో సైలెంట్‌గా ఉన్నప్పటికీ.. సనాతన ధర్మాన్ని స్వీకరించిన పవన్ మాత్రం, ఎట్టి పరిస్థితిలో ఊరుకోకుండా ఉగ్రరూపమెత్తుతారన్న నమ్మకం అన్నమాట! అవసరమైతే మరోసారి కాషాయం కట్టి తిరుమలకు కాలినడకన వెళ్లి, ధర్మాగ్రహం ప్రకటిస్తారన్న మాట! ఈ నమ్మకంతోనే హిందువులు కూటమికి చేయెత్తి జైకొట్టారు.

కానీ.. తీరా రెండ్రోజుల క్రితం తిరుమలలో కనిపించిన ఓ పిచ్చోడిని చూసి, హిందువులకు మళ్లీ 'పిచ్చోళ్ల స్వర్గం' మొదలయిందా అన్న భయం ఆవహించింది. సోమవారం తిరుమల ఘాట్‌రోడ్‌లో.. 18 కిలోమీటర్లు ఏక బిగిన కొత్త స్కూటర్‌పై ప్రయాణించిన అంజాద్‌ఖాన్ అదే పిచ్చోడు, అలిపిరి టోల్‌గేట్ దగ్గర ఉన్న సెక్యూరిటీని దాటేసి, వాహనాలను కొట్టేసి కొండెక్కేశాడు. దీనిని గమనించిన సెక్యూరిటీ, వైర్‌లెస్ సెట్ల ద్వారా పైకి సమాచారం అందించారు. దానితో ఆయాసం కమ్ ఉబ్బసంతో కూడిన నీరసం ఆవహించిన సెక్యూరిటీ అధికారులు, 'చాలా కష్టపడి' తిరుమల చేరిన అంజాద్‌ఖాన్‌ను పట్టుకున్నారట. ఈ విషయం తెలిసిన మీడియా ప్రతినిధులు 'ఏంది ఈ యవ్వారం' అని అడిగితే.. "ఏం లేదప్పా.. ఇతగాడి పేరు అంజాద్‌ఖాన్. కొంచెం మెంటల్. అంటే మానసిక పరిస్థితి సక్కంగా లేదు. రుయాలో ట్రీట్‌మెంట్ తీసుకుంటూ ఇక్కడికి వచ్చాడులేప్పా. కిందకు తోలుకెళుకెళుతున్నాం లే" అని సీఐ చావుకబురు చల్లగా చెప్పారట. దానితో 'నాయాల్ది.. కత్తి అందుకో జానకీ'.. అని పాత




సినిమాలో కృష్ణంరాజు డైలాగు చెప్పినంత కోపమొచ్చింది హిందూ సమాజానికి! జగన్ జమానాలో చెప్పిన డైలాగులే, కూటమి హయాంలోనూ డెలివరీ కావడమే వారి కోపానికి అసలు కారణం. ఏలికల సెక్యులర్ చల్లని మనసు పుణ్యాన తిరుపతిలో మసీదులు, చర్చిలు లెక్కలేనన్ని ఉన్నాయి. కానీ మన అంజాద్‌ఖాన్ అనే పిచ్చోడు అక్కడికి వెళ్లకుండా.. రెండు లీటర్ల పెట్రోల్ పోసుకుని మరీ కొండెందుకెక్కినట్లు? అదే లోకల్‌గా ఉన్న మసీదు, చర్చిలకు వెళితే పెట్రోలు కూడా ఆదా అయ్యేది కదా? కుటుంబ సభ్యులు చెబుతున్నట్లు.. అంజాద్ భాయ్‌కు మెంటల్ ఉండి, రుయా ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటుంటే.. మధ్యలో ఎలా రోడ్డుమీదకు కొత్త స్కూటర్‌తో ఎంటరయ్యాడు?

అసలు దిమాక్ సక్కంగా ఉన్నోళ్లకే కొత్త స్కూటర్.. అందునా నెంబర్ కూడా ఇవ్వని కొత్త స్కూటరు ఇవ్వరు కదా? మరి 'పాగల్'గానికి కొత్త స్కూటర్ ఎట్లిచ్చారు? అసలు అంజాద్ అనే వాడికి పిచ్చి ఉన్నట్లు డాక్టర్లు తేల్చారా? లేదా? ఇందులో ఏది నిజం? ఏది అబద్ధం?.. మెడపై తల ఉన్న ఏ పిచ్చోళ్లకైనా వచ్చే సందేహాలివి! కానీ గమ్మత్తుగా పోలీసులకు మాత్రం, ఇలాంటి సందేహాలు రాకపోవడమే వింత. బహుశా ఖాకీల మెదలు ప్రత్యేకమేమో?

పోలీసులను పక్కనపెడితే.. ప్రజల చే యి పట్టుకుని నడిపించే మీడియా బుద్ధి ఏమైంది? జగన్నాయకుడి సన్నిథిలో జరిగిన ఇంత పెద్ద వార్తను ఎక్కడ?.. ఏ పేజీలో ప్రింట్ చేయాలో కూడా తెలియని బుర్రతక్కువ మేధావులతో మీడియా నడిపిస్తున్నారా?.. అసలు పేరుగొప్ప ఈనాడు, సాక్షి వంటి మోతుబరి పత్రికల్లో ఈ వార్త ఎక్కడ వచ్చిందో తెలిస్తే నోటితో నవ్వరు. ఇంకోదానితో నవ్వుతారు. తిరుపతి లోకల్ ఎడిషన్‌లో, అదికూడా జిల్లాపేజీల్లో.. ఎవర న్నా చదువుతారేమోనని, జాగ్రత్తగా లోపలిపేజీల్లో అచ్చొత్తారు. అన్నట్లు జగనన్న సతీమణి భారతీరెడ్డి వదిన నడుపుతున్న సాక్షి పత్రిక అయితే.. అంజాద్‌ను మతిస్థిమితం లేని వాడిగా ముందే సర్టిఫికెట్ ఇచ్చేసింది. నవ్విపోదురు కాక నాకేటి సిగ్గన్నట్లు!

మరి అదే మోతుబరి మీడియా గత రెండురోజుల నుంచి పాస్టర్ ప్రవీణ్ మరణంపై పుంఖానుపుంఖాల కథనాలు పోటీలు పడి మరీ వండివార్చాయి. పాస్టరు గారు కొన్న మందుబాటిళ్ల వైన్‌షాపుల నుంచి.. తూలుకుంటూ బండి తిప్పిన ఫొటోలు, వీడియోలు.. ప్రవీణ్ ఆ మధ్యలో ఎక్కడ కు వెళ్లారంటూ పెద్ద పెద్ద బీజీలు వేసి, ప్రేక్షకుల దుంపతెంచాయి. కానీ తిరుమలపైకి ఒక అన్యమతస్తుడు వెళ్లిన వార్త గానీ.. ఎందుకు వెళ్లాడన్న కథనం గానీ రాస్తే ఒట్టు. ఇదీ మీడియా సామాజిక, సెక్యులర్ బాధ్యత!



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025

## నాగర్ కర్నూల్ జిల్లాలో దైవ దర్శనానికి వచ్చిన యువతి గ్యాంగ్ రేప్

### - ఘటనలో విస్తుపోయే నిజాలు

**నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చి రాత్రి 10 గంటల సమయంలో ఆలయ సమీపంలో బహిర్భూమికి వెళ్ళగా అక్కడే మద్యం తాగుతున్న స్థానిక ఆటో డ్రైవర్లు, స్థానికులు 7 మంది కలిసి దుస్తులు విప్పి, విచక్షణారహితంగా కొడుతూ గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. మద్యం సేవిస్తూ ఉదయం 4 గంటల వరకూ ఒకరి తరువాత మరొకరు ఈ ఘాతుకానికి పాల్పడగా, దాహం వేస్తుందని అడిగిన ఆ మహిళ నోట్లో మూత్రం పోసి మరీ లైంగిక దాడికి పాల్పడి ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు, పుస్తెలు, కమ్మలు దోచుకొని వెళ్లారు.




## 400 ఎకరాల భూమి సెంట్రల్ యూనివర్సిటీది కాదు

మొదటి పేజీ తరువాయి..

400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపదను న్యాయస్థానంలో పోరాడి విజయం సాధించి తిరిగి ప్రజలకు ఆస్తిగా ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన 534.28 ఎకరాల భూమిని 2004తెలిపారు. రెవిన్యూ అధికారులకు అప్పగించగా, వారు గోపన్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36 లో 191.36 ఎకరాలు సర్వేనెంబర్ 37 లో 205.20 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి అప్పగించి భూ బదలాయింపు చేసుకున్నారని తెలిపారు. భూ బదలాయింపు జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీ రావు ప్రాతినిథ్యం వహించిన ఐఎం జి ఫ్లోరిడాకు చెందిన ఐఎంజి భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించారని, ప్రభుత్వం ఒప్పందం మేరకు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా శ్రేయస్సుకు వ్యతిరేకంగా కోట్లాది విలువైన 400 ఎకరాల భూమిని ఐఎంజి భారత్ కు కేటాయించడాన్ని రద్దు చేశారని తెలిపారు.

అప్పటి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఐఎంజి భారత్ సవాల్ చేస్తూ హైకోర్టులో WP NO 24781 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఐఎంజి భారత్ వేసిన రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్య మంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు న్యాయస్థానంలో మంచి అడ్వకేట్లు నియామకం చేసి ప్రభుత్వపరంగా వాదనలు వినిపించారని వివరించారు. మన వనరులు మనకే కావాలని, ఆస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న ఈ భూమిని ప్రభుత్వానికి తీసుకువచ్చే విషయాన్ని పట్టించుకోకపోగా గాలికి వదిలేశారని విమర్శించారు.

కోట్లాది విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోనే ఉంటే మరో రకంగా గత పాలకులు వారి చేతుల్లోకి తెచ్చుకోవాలనే కుట్రతోనే న్యాయస్థానంలో గట్టిగా కొట్లాడ లేదన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఉన్న 400 ఎకరాల భూమి రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా యావత్తు మంత్రి మండలి కూర్చొని ఆలోచన చేసి ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి పోనివ్వకుండా ప్రజలకు సంపద సృష్టించే ఆస్తిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మంచి న్యాయవాదులను నియామకం చేసి న్యాయస్థానంలో కొట్లాడి వేల కోట్ల విలువైన భూమిని రాష్ట్రానికి తీసుకొచ్చామని ఇది ప్రజల విజయమని అన్నారు.

ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పాలకుల మాదిరిగా ప్రజా ప్రభుత్వం స్పందించకుంటే వేలాది కోట్ల విలువైన 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం అయ్యి ఉండేది కాదా అని వారిని ప్రశ్నించారు.

ప్రైవేటు వ్యక్తి నుంచి తీసుకువచ్చిన భూమిని రాష్ట్ర ప్రజలకు ఆస్తిగా సృష్టించాలని, లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీ ఐఐసీకి అప్పగించామే తప్ప ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదన్నారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీలో ఫేస్ 1, ఫేస్ 2కి పునాదులు వేయడం వల్లనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల అనేక ఐటీ సంస్థలు నగరానికి వచ్చి కంపనీలు పెట్టడం వల్ల లక్షల మంది యువతకు ఉద్యోగాలు దొరికాయని తద్వారా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందన్నారు.

అదే తరహాలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో సంపద సృష్టించడం యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచనతో దాని అభివృద్ధి చేస్తున్నామే తప్ప ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి స్వార్థం లేదని వివరించారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్ లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, దాని లో భాగంగా మష్రూమ్ రాక్ ను కాపాడడానికి ప్రత్యేక చర్యలు గైకొనడంలో భాగంగా ఈ ప్రాంతాలను లే అవుట్ నుండి మినహాయించామని చెప్పారు. పొల్యూషన్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ ఉండాలని పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

ప్రైవేటు వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసి కాపాడిన ఈ భూమిని ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు వారి మీడియా సంస్థల ద్వారా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టమని ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వమన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో నాకు వ్యక్తిగతంగా బాండింగ్ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని అందుకు కావలసిన సహకారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అక్కడ చదివిన ప్రతి విద్యార్థికి బయటకు రాగానే ఉద్యోగాలు రావాలని, మంచి భవిష్యత్తు ఉండాలని మా ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు.

## కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక పంపండి

మొదటి పేజీ తరువాయి..

పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు బండి సంజయ్ కుమార్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జి.నగేశ్, రఘునందన్ రావు తదితరులు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. కంచె గచ్చిబౌలి లోని 400 ఎకరాల పర్యావరణ, హెరిటేజ్ భూములని పేర్కొన్నారు.

హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరమని ఈ సందర్భంగా వారు భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. అనేక రకాల ఔషధ మొక్కలు, వివిధ పక్షి జాతులతో ఆ ప్రాంతమంతా అలరారుతోందన్నారు. ఇంతటి విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్‌గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తోందన్నారు.

హెచ్ సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని ఆ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక ఇవ్వాలని అటవీ, పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తరువాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రజతోత్సవ సభ ధూం ధాం చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

మండలి ఎల్పోపి ఎమ్మెల్సీ మధుసూదన చారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, చల్ల ధర్మ రెడ్డి, డి.ఎస్. రెడ్యా నాయక్, శంకర్ నాయక్, గండ్ర వెంకట రమణారెడ్డి,నన్నపునేని నరేందర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, గండ్ర జ్యోతి నాగ జ్యోతి వంటి వరంగల్ ముఖ్యనేతలతో పాటుమాజీ ఎంపీ జె. సంతోష్ కుమార్,



మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నేతలు మాట్లాడుతూ.. అధినేత ఆదేశాలతో ఉద్యమసమయంలో కూడా అనేక భారీ సభలను సమర్థ వంతంగా నిర్వహించి విజయవంతం చేసినామని అన్నారు. వరంగల్ లో సభా నిర్వహణ పార్టీకి కలిసొచ్చే అంశమని తమ ఆనందం వ్యక్తం చేశారు. రజతోత్సవ మహా సభ నిర్వహణ కోసం ఇప్పటికే వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద 1213 ఎకరాల స్థలాన్ని మహా సభకు అనువుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

ఇందులో 154 ఎకరాలు మహా సభ ప్రాంగణం వుంటుందన్నారు. పార్కింగ్ కోసం 1059 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు ఇందులో దాదాపు 50,000 ఎకరా వాహనాలు పార్కింగ్ చేసుకునే వీలుంటుంది అన్నారు. పార్టీ ఆవిర్భవించి ఇరవై అయిదు ఏళ్ల రజతోత్సవ సందర్భం కావడం తో కనీ వినీ ఎరుగని రీతిలో మహసభను నిర్వహించనున్నట్టు వరంగల్ జిల్లా నేతలు తెలిపారు.

రాష్ట్రం నలు మూలల నుండి పార్టీ కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తెలంగాణ వాదులు ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారని తెలిపారు. సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రజతోత్సవ మహాసభకు తరలివచ్చే ప్రజల కోసం 10లక్షల మజ్జిగ ప్యాకెట్లను, 10 లక్షల నీళ్ల బాటిలను సిద్ధంగా ఉంచనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ తదితర ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకం కలగకుండా 1500 మంది వాలంటీర్లను నియమించనున్నారు. అత్య వసర వైద్య సేవలను, అంబులెన్సు అందుబాటులో ఉంచాను అన్నారు

### నాటి ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తాం: వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ

నాటి ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ స్వరాష్ట్ర కోసం సాగిన శాంతియుత పోరాటంలో అనేక సభలను నిర్వహించుకున్న ఘనత వరంగల్ గడ్డకు ఉన్నదని జిల్లా నేతలు తెలిపారు.

ఆనాటి ఉద్యమ సమయంలో నిర్వహించిన విశ్వరూప మహాసభ విజయవంతమైన స్ఫూర్తితో రజతోత్సవ మహాసభను విజయవంతం చేసుకుంటామని వరంగల్ జిల్లా నేతలు ధీమా వ్యక్తం చేశారు.

వరంగల్ గడ్డ ముద్దుబిడ్డలు మహాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్లు అందించిన ఉద్యమ స్ఫూర్తితో తిరిగి పార్టీ పార్టీ కోసం ప్రజల కోసం తమ కార్యాచరణను అమలు చేస్తామన్నారు.

తెలంగాణ సాధన అనంతర కాలంలో కేసీఆర్ ఆధ్వర్యంలో సాగిన తొలి తెలంగాణ ప్రభుత్వ పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో దేశం లో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధిని సంక్షేమాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిదేనిని వరంగల్ జిల్లా తెలిపారు.

తెలంగాణ కైనా వరంగల్ కైనా కేసీఆరే శ్రీరామ రక్ష అనే విషయం మరోసారి నిరూపితమైపోయిందన్నారు. నాడు పదేళ్ల పాలనలో వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని వారు గుర్తు చేశారు.

రెండు వేల ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి, తెలంగాణ నేతన్నలకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ వస్త్ర పరిశ్రమకు ఊతమిచ్చే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. హైదరాబాదులో ఉన్న సూపర్ స్పెషాలిటీ దవాఖానాలకు పోటీనిచ్చే రీతిలో 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం తమ పార్టీ ప్రభుత్వం హయాంలో వరంగల్లో ప్రారంభం కావడం గొప్ప విషయం అని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపును తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనిని తెలిపారు.

వరంగల్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడం దగ్గరనుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. వరంగల్ హనుమకొండ జంట నగరాలను అభివృద్ధిపరుస్తూనే జిల్లాలోని మారుమూల ప్రాంతానికి అభివృద్ధిని విస్తరించిన అంశాలను వారు గుర్తు చేశారు. అభివృద్ధిలో హైదరాబాదుతో పోటీపడి విధంగా వరంగల్లును తీర్చిదిద్దన ఘనత కేసీఆర్ దేనని వారన్నారు.

అంతే కాకుండా..సాగునీటి ప్రాజెక్టుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల పూర్తి, సమ్మక్క బరాజ్.. నిర్మాణం, హైదరాబాద్ తర్వాత తొలి ద్వితీయ శ్రేణి ఐటి నగరం గా తీర్చిదిద్దటం, కాళోజీ కళా కేంద్ర నిర్మాణం,వరంగల్ కు పోలీస్ కమిషనరేట్ హోదా, ఉమ్మడి జిల్లా ను పాలనాసౌలభ్యం కోసం ఆరు జిల్లాలుగా ఏర్పాటు, చెరువుల పునరుద్ధరణ కోసం చెప్పటిన బృహత్తర పథకానిక్ మిషన్ కాకతీయగా పేరు, రాజముద్రలో కాకతీయ కళా తోరణం మొదలైనవి ఉన్నాయన్నారు. ఇట్లా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాలుగా వరంగల్ గడ్డ కు కేసిఆర్ ప్రభుత్వం చేసిన కృషి మరువలేమన్నారు. తిరిగి కెసిఆర్ పాలనను తెలంగాణ ప్రజ లకు అందించడం ద్వారా వరంగల్ జిల్లా కేసీఆర్ రుణం తీసుకోబోతుం దని స్పష్టం చేశారు కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొని గాడితప్పిన తెలంగాణ రైతన్నల సంక్షేమాన్ని అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టడానికి వరంగల్ జిల్లా బిడ్డలంగా ముందు వరసలో ఉంటామని ప్రతినబూనారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అధినేతకు బహుమతిగా అందజేస్తామని వరంగల్ జిల్లా పార్టీ ముక్త కంఠంతో ప్రకటించింది.

## పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ప్రమాదం?

పాస్టర్ ప్రవీణ్ అనుసరించిన నిర్లక్ష్యమైన ప్రవర్తన మరియు సమాజం దీనిని తప్పుగా హత్యగా చూపించే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని వివరిస్తూ:


పాస్టర్ ప్రవీణ్ తన నిర్లక్ష్యంతో తనను తాను ప్రమాదంలోకి




నెట్టుకున్నాడు. కోదాడలో ఒకసారి, తరువాత ఏలూరులో మద్యం కొన్నారు. విజయవాడలో రోడ్డుపైనే నిద్రపోయాడు. ట్రాఫిక్ ఎస్ఐ (రోడ్డు భద్రత అధికారి) ఆయన బైక్‌కి హెడ్లైట్ లేదని గమనించి, ప్రయాణించవద్దని హెచ్చరించారు. అయినా ఆయన పట్టించు కోకుండా ముందుకు వెళ్లాడు. చివరకు జరిగినది ఏంటంటే, మద్యం మత్తులో ప్రమాదం చేసుకున్నాడు.

ఇది స్పష్టమైన తప్పుడు ప్రవర్తనకు ఓ ఉదాహరణ. కానీ





సమాజంలో కొందరు మాత్రం ఈ వ్యవహారాన్ని వక్రీకరించి, ఈ ప్రమాదాన్ని హత్యగా చూపించాలని ప్రయత్నిస్తున్నారు. ఇది బాధ్యతారహితమైన మరియు నైతికంగా తప్పైన ప్రవర్తన. అసలు సమస్య పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే! దీనిని హత్యగా చూపించడం, నిజాన్ని మరుగున పెట్టే ప్రయత్నమే.

-చైతన్య

## సీఐడీ సంజయ్ కుమార్‌కు సుప్రీం నోటీసులు

మొదటి పేజీ తరువాయి..

కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది. ఇంతకు ముందు అగ్నిమాపక విభాగంలో డీజీగా పనిచేసిన సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు అయింది.



## తెలంగాణా ఉద్యమకారుల పోస్టర్‌ను ఆవిష్కరించిన పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్:** తెలంగాణా ఉద్యమకారులకు తాము అండగా నిలుస్తామని, వారి సాధక బాధకాల పట్ల ఉద్యమ నాయకుడిగా తనకు పూర్తి అవగాహన ఉందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల స్థలం 25 వేల పెన్షన్స్ సౌకర్యం తోపాటు సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండు తో ఏప్రిల్ 21న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం మంగళవారం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సితాఫలమండీలో జరిగింది. కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు జానకి రెడ్డి, రాంబాబు ముదిరాజ్, దయానంద్ గంగాపుత్ర , జగన్ యాదవ్, ఆర్కే భూపాల్, లక్ష్మణ్, నరసింహ చారి, అమర్, సత్తన్న, నాగరాజు,శివ్ నేత, రాజేష్, లలిత, సరోజినీ తదితరులు పాల్గొన్నారు..


## లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే...

- పేదరికం నిర్మూలన దిశగా లోకేష్ అడుగులు!
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న మంత్రి
- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల
- మొదటి దశలో మూడు వేల పట్టాల పంపిణికి రంగం సిద్ధం
- మన ఇల్లు - మన లోకేష్ పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణీ

**అమరావతి, మహానాడు:**

లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు నారా లోకేష్‌ను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుండే నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు.

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ళ పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు



చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళు ్లగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందినా ఆ హామీ అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది మంగళగిరి శాసన సభ్యుడిగా నారా లోకేష్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణ లో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుండి వివిధ శాఖల తో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇల్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు.

అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమ స్యను కూడా పట్టుదలగా తీసుకోని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో మూడు వేల ఇల్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం చేశారు నారా లోకేష్. ప్రభుత్వ భూముల్లో నివసి స్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీ కరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయ నున్నారు. పట్టాల పంపిణీతో పేదలకు భరోసా లభించనుంది. ఈ నెల మూడోతేదీన మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయనున్నారు.

నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నారు. నాలుగోతేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదిక పై లబ్ధిదారులకు లోకేష్ యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేయనున్నారు. ఏడో తేదీన పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు, ఎనిమిదిన రత్నాల చెరువు, మహానాడు-2 కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు.

11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేష్ పట్టాలు అందజేయ నున్నారు. మొత్తంగా మూడువేలకుపైగా పట్టాల పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025 ||




## అత్యధికంగా పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీయే!

- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

**మండపేట, మహానాడు:** పట్టణం, సంఘం కాలనీ-2 లో మంగళవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పింఛన్ల పంపిణీ కార్యాక్రమంలో పాల్గొన్నారు. పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వేగుళ్ళ మాట్లాడారు. భారత దేశంలోనే అత్యధికంగా పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పింఛన్ లబ్ధిదారులకు ఒకటో తేదీన వారి ఇళ్ళకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు



ఉంగరాల రాంబాబు, గుత్తుల సత్తిబాబు, వేమగిరి మోసె, కోనె రమేష్, తదితరులు ఉన్నారు.

# ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తాం!

- వారు దోచుకున్న ప్రతి రూపాయినీ ప్రజలకిస్తాం
- తప్పు చేసినవారే బాతు రూమ్ ల్లో జారిపడుతున్నారు
- జగనో టూరిస్ట్..
- కాంగ్రెస్ పిలుపు కోసం ఎదురుచూపులు
- అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు
- మంత్రి సవిత

**పెనుకొండ, మహానాడు:** అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు ఎక్కడ దాకున్నా బయటకు తీసుకొస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని స్వాధీనం చేసుకుని, ప్రజలకిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తప్పు చేయనప్పుడు భయమెందుకని, తమ ప్రభుత్వం ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోదని తెలిపారు.

పట్టణంలోని గడంగ్ వీధి, కుమ్మరిదొడ్డి కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను స్వయంగా మంత్రి సవిత పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేకరులతో ఆమె మాట్లాడారు. మొన్న ఉగాది, నిన్న రంజాన్, ఈరోజు పెన్షన్ల పండగను రాష్ట్రంలో జరుపుకొంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షలకు పైగా లబ్ధిదారులకు రూ. 2,717 కోట్లు అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.61 లక్షల మందికి రూ.117 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.17 కోట్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉద్ధృతంగా చేపడుతున్నారన్నారు.

దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వితంతవులు, వృద్ధులకు రూ.4



వేలు, వికలాంగులకు రూ.6 వేల మేర పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కుంటున్నామన్నారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్టు వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. త్వరలో టీచర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపారు.

### పెనుకొండ రూపరేఖలు మారుస్తున్నాం...

అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే పెనుకొండ పట్టణం రూపరేఖలు మార్చినట్టు మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం పట్టణంలోనే రూ.5 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు పూర్తి చేశామని, త్వరలో కోనాపురం, ఇస్లాపురం రోడ్లను కూడా నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఇటీవలే పెనుకొండ ఆర్చ్ ని అభివృద్ధి చేశామని, త్వరలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. పట్టణంలో మంచినీటి కల్పనకు ఇప్పటికే పటిష్ఠ చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత తెలిపారు.

### పశువుల సంరక్షణకు పెద్దపీట

ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తం గోకులం షెడ్లు నిర్మాణాలు ప్రారంభించామన్నారు. దీంతో పాటు పశువులకు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి మంచినీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వచ్ఛాంధ్రలో పెనుకొండ పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలుపుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు.

### ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తాం

జగన్ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులను ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని కూడా స్వాధీనం చేసుకుని ప్రజలకిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్లు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందన్నారు. తప్పు చేయకుంటే ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని, రెడ్ బుక్ అంటే భయమెందుకని మంత్రి ప్రశ్నించారు.

తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటోందని స్పష్టంచేశారు. తప్పు చేసిన వారే బాత్ రూమ్ లు జారి పడుతున్నారని, వారికి కాళ్లు విరిగితున్నాయని, కొందరు



బొంబాయికి ఫ్లైట్ లో వెళుతున్నారని, మరికొందరు మెంటల్ గా డిస్ట్రబ్ అవుతున్నారని, ఇంకొందరికి బీపీలు, షుగర్లు పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు.

### జగనో టూరిస్ట్...

జగనో టూరిస్ట్ అని, అప్పుడప్పుడూ రాష్ట్రానికి వచ్చి బెంగుళూరుకు వెళ్లిపోతుంటారని మంత్రి సవిత ఎద్దేశా చేశారు. ఆయన అయిదేళ్ల పాటు కళ్లు మూసుకుని కూర్చోవడం వల్లే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్‌లో చేరడానికి జగన్ చూస్తున్నారన్నారు. ఆ పార్టీ పిలుపుకోసం ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. 2014-19 మధ్య అధికారంలో తమ పార్టీ ఉందని, తరవాత 2019-24 మధ్య ప్రతిపక్షంగా ప్రజల తరఫున పోరాటం చేశామన్నారు. ఈరోజు వైసీపీ వారు అసెంబ్లీకి కూడా రావడానికి భయపడుతున్నారని, దొంగల్లా వచ్చి వెళుతున్నారని అన్నారు. తామేనాడూ వైసీపీ నాయకులు మాదిరిగా పారిపోలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025

## పేదల పెన్నిధి సీఎం చంద్రబాబు

● ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, మహానాడు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పెన్నిదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కొనియాడారు. సూర్యుడు ఉదయించక ముందే పింఛన్ లబ్ధిదారుల ఇంటి కి వెళ్లి తలుపు తట్టి అందించి, వారి కళ్ళల్లో ఆనందం నింపారు ఎమ్మెల్యే. పింఛన్లు పంపిణీని ఒకటో తేదీ మంగళవారం నవిరి కాలనీలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వృద్ధాప్య, వితంతు పింఛన్‌లను 3000 నుంచి 4000 కు, వికలాంగ పింఛన్ 3000 నుంచి 6000 కు పెంచుతామని ఇచ్చిన మాట తూ.చ తప్పకుండా అమలు చేసి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు, కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు, మహానాడు: నియోజకవర్గం, కర్నూలు మండలం, మామిదలపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని మంగళవారం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. వృద్ధులకు, వితంతువులకు, 4000 రూపాయలు, వికలాంగులకు, 6000 రూపాయలను ఇంటి దగ్గరికి వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించి పంపిణీ చేశారు. అలాగే స్థానికంగా ఉన్న ఎంపీపీ పాఠశాలను సందర్శించి, అక్కడ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి, పాఠశాల హాజరు పట్టికను పరిశీలించి, అలాగే స్థానికంగా ఉన్న సచివాలయాన్ని సందర్శించి, సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. అలాగే స్థానికంగా ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో పింఛన్ల పంపిణీ

యర్రగొండపాలెం, మహానాడు: పట్టణంలోని చైతన్య నగర్‌లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను అందించారు.



కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన పింఛన్లను ఉదయం ఏడు గంటల నుండే పంపిణి చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు, కాలువలు పరిశీలించిన ఎమ్మెల్యే విజయకుమార్

నాగులుప్పలపాడు, మహానాడు: మండలం చేకూరపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ పంపిణీని ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందించారు.



అనంతరం గ్రామంలో సీసీ రోడ్డులను, తారు రోడ్డును, సైడ్ డ్రైన్స్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు తెళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ఇంటూరి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరణం మోహన్ రావు, యూనిట్ ఇన్‌ఛార్జి నెప్పలి శివకృష్ణ, భాస్కర్, శివ శంకరావు, సీహెచ్. త్రిమూర్తి, పైనం సురేష్, పైనం జార్జి, రాజు, మెట్టు సుబ్బయ్య నాయుడు, స్వర్ణ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేరుస్తున్న కూటమి సర్కారు

● ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి

ఎమ్మిగనూరు, మహానాడు: పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని 32వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి మంగళవారం పింఛన్లు అందజేశారు. అంతకుముందు వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకి



స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో టీడీపీ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు.

ప్రజల సంక్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో లక్షా 75 వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు తయారు కావాలి

● మహిళల ఉపాధికి, నిరుద్యోగ నిర్మూలనకు కృషి
● దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వినికిడి పరికరాల పంపిణీ
● మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మంత్రి సుభాష్

కాజులూరు, మహానాడు:

మహిళా పారిశ్రామిక వేత్తలే లక్ష్యంగా రాష్ట్రంలో ఏటా లక్ష 75 వేల మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించడమే, కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మహిళల్లో ఆత్మ గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

మంగళవారం ఆయన కాకినాడ జిల్లా కాజులూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, వినికిడి యంత్రాల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కుట్టు మిషన్



నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు ఉంటుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేస్తామన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి కుట్టడానికి బట్టల ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన వారు సుమారుగా 180 మంది వరకు గుర్తించామని అన్నారు.

వీరిచేత చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామని, 40 ఏళ్ళలోపు వితంతువులకు ఎంబ్రాయిడరీ కోర్స్ ఉచితంగా నేర్పిస్తూ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రోజుకు రూ.300 రూపాయలు వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడు తున్నామని తెలిపారు. త్వరలో రామచంద్రపురం పట్టణంలోని వీఎస్‌ఎం కళాశాలలో నియోజకవర్గంలోని పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుకున్న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పి వేణుగోపాలరావు, కాజులూరు తహశీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు, అలింకో ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బయోఇంధన రంగంలో విప్లవాత్మక మైలురాయి.. రిలయన్స్ సీబీజీ!

● నేడు కనిగిరిలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకారం
● 5 ఏళ్లలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు, 2.5 లక్షల మందికి ఉపాధి!






అమరావతి, మహానాడు: భారత్‌లో 2035 నాటికి కర్బన ఉద్గారాలను జీరోస్థాయికి తేవడమే లక్ష్యంగా సంప్రదాయేతర ఇంధన వనరులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ఈ లక్ష్యసాధన కోసం విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగవంతంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో రిలయన్స్ సంస్థ రూ.65వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా రిలయన్స్ తొలి సీబీజీ ప్లాంట్‌కు ప్రకాశం జిల్లా కనిగిరిలో నేడు మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు.

బయో ఇంధన రంగంలో ఇదొక మైలురాయిగా నిలవనుంది. రాబోయే 5 ఏళ్లలో రిలయన్స్ ఏర్పాటుచేసే 500 సిబిజి ప్లాంట్లకు అనుబంధంగా ఎనర్జీ ప్లాంటేషన్ ద్వారా 5 లక్షల ఎకరాల బంజరుభూమి ఉపయోగంలోకి వస్తుంది. రాష్ట్రంలో 2.5లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అన్నిప్లాంట్లు ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రతిఏటా 40లక్షల మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. వ్యవసాయ అవశేషాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు, ఇంధన పంటల ఆధారంగా రిలయన్స్ సంస్థ పాన్ ఇండియా సీబీజీ ప్లాంట్లను నిరర్థక భూముల్లో ఏర్పాటు చేస్తోంది.

రిలయన్స్ సంస్థ దేశవ్యాప్తంగా 4 ఇంటిగ్రేటెడ్ సీబీజీ హబ్‌లను విభిన్న బంజరుభూముల్లో ఏర్పాటుచేస్తుండగా, అందులో ప్రకాశం జిల్లాలో ఒక హబ్ ఏర్పాటుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, అనంతపూర్, చిత్తూరు, కడప జిల్లాల్లో అధికంగా బంజరుభూములు ఉన్న ప్రాంతాల్లో సీబీజీ ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. రాష్ట్రంలోని నిరర్థక భూముల్లో కేవలం 3 నుంచి 4 శాతం భూమిలో ఎనర్జీ క్రాప్స్ ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే లక్ష్యంతో రిలయన్స్ 500 ఇంటిగ్రేటెడ్ సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తోంది.

సీబీజీ ప్లాంట్, క్యాప్టివ్ ఎనర్జీ ప్లాంటేషన్ కోసం ప్రతి ప్లాంటుకు వెయ్యి ఎకరాల బంజరుభూమి అవసరమవుతుంది. ఒక సీబీజీ ప్లాంటు నెలకొల్పడానికి రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ రూ.130 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇందులో ప్లాంటు ఏర్పాటుకు రూ.105 కోట్లు, సమీప బంజరుభూముల పునరుజ్జీవనానికి రూ.25కోట్లు వెచ్చిస్తుంది. ప్రతి సీబీజీ ప్లాంటు ఏటా 7,800 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ తో పాటు 22వేల మెట్రి టన్నుల హైక్వాలిటీ ఫెర్మినేటెడ్ మాన్యూర్‌ను ఉత్పత్తిచేస్తుంది. దీనిద్వారా 3వేల ఎకరాల భూమిని సారవంతంగా మార్చవచ్చు.

రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.5 లక్షల బంజరు భూముల్లో హైబ్రిడ్ నేపియర్ గ్రాస్, ఇతర ఎనర్జీ పంటలను పెంచడం ద్వారా ఇంటిగ్రేటెడ్ సీబీజీ ప్లాంట్లను నెలకొల్పాలని రిలయన్స్ సంస్థ నిర్ణయించింది. సీబీజీ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఫెర్టిలైజర్ ను ఉపయోగించి నిరర్థక భూములను ఉత్పాదక భూములుగా మారుస్తారు. దీనిద్వారా ప్లాంట్లు నెలకొల్పే ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. రిలయన్స్ సీబీజీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు మెరుగవుతాయి. సీబీజీ ప్లాంట్ లకు సమీపంలో ఉత్పత్తి అయ్యే సేంద్రీయ ఎరువుతో సమీప ప్రాంత నిరర్థక భూములను సారవంతంగా మార్చడానికి ఆస్కారమేర్పడుతుంది.

భారత్‌లో 13 కేటగిరిలకు చెందిన 160 మిలియన్ ఎకరాల బంజరుభూమి ఉండగా, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రతిఏటా నిరర్థక భూమి పెరుగుతూ వస్తోంది. దేశంలోని మొత్తం బంజరుభూమిలో 50శాతం భూమి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనే ఉంది. సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున పారిశ్రామికీకరణ జరిగి జీడీపీ వృద్ధి చెందుతుంది. అన్ని సీబీజీ ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభమైతే రోజుకు 9.75 లక్షల ఎల్ సీవీలను నింపుతుంది. ఇది మొత్తం ఇంధన అవసరాల్లో 5 శాతాన్ని భర్తీ చేస్తుంది. సీబీజీ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే 110లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రియ ఎరువు ద్వారా 15 లక్షల ఎకరాల భూములను సారవంతంగా మార్చేందుకు ఉపకరిస్తుంది.

## సెంట్రల్ డెల్టాకు గుండెకాయ... లొల్ల లాకుల సిస్టం!

● ఆధునికీకరణకు అందరి సహకారం అవసరం
● డిస్ట్రిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట, మహానాడు: సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు కాటన్ నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికంగా అభివృద్ధి లేని జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు. సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరామని తెలిపారు.



జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహ కారం అందిస్తున్నారని చెప్పారు. తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగంపై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. మరో పక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరినట్టు తెలిపారు. అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మన్‌లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.

జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహా రావు, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మన్‌లుగా ఎన్నికైన అందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి పాలనలోనే సాధ్యం

● రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

భీంపోలు, మహానాడు: అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, భీంపోలు పంచాయతీలో భీంపోలు సర్పంచ్ భిమ్మలమ్మ ఈశ్వరరావు అధ్వర్యంలో మాజీ మంత్రి, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మంగళవారం వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడారు. నాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల, వికలాంగుల అభ్యున్నతి కోసం ఇటువంటి సంక్షేమ పథకాలు పెట్టారన్నారు. ఆ ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం కొనసాగు



తోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని, వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం గాలికి వది లేసి పరిపాలన చేశారని విమర్శించారు. భవి ష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని, విజన్ ఉన్న నాయకుడు చంద్ర బాబు నాయుడు అని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలాగే కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుమార్, సచివాలయ సిబ్బంది, మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు జోగులు నిర్మల, యూనిట్ ఇన్‌ఛార్జీలు లక్ష్మణరావు సుందరరావు, దీన్ను టీడీపీ నాయకులు సన్నీ బాబు, అప్పలస్వామి, తిరుపతి దేముడు, శ్యామ్ కో ఆప్షన్ సభ్యులు మదీనా, మాజీ ఎంపీటీసీ కొండమ్మ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అప్పారావు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, ఎంపీడీవో కుమార్ సమర్ధి, కొత్తూరు వైస్ ప్రెసిడెంట్ గాలి నర్సింహారావు, దోన్నుచిరంజీవి జగన్ ఆనంద్ స్వామి, బిడ్డ మహేష్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

06
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025

# మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై దృష్టి

- అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మంత్రి అనిత క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రిని కలిసిన రాష్ట్ర పాస్టర్ల యూనియన్
- ప్రవీణ్ పగడాల కేసుపై హోంమంత్రితో చర్చించిన పాస్టర్లు
- హోం మంత్రి అనిత

**నక్కపల్లి:** పోలీసులు లోతైన విచారణ చేస్తున్నారు. పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నాం. ఈరోజో,రేపో డిటైల్ రిపోర్ట్ వస్తుంది. ప్రవీణ్ పగడాల అంటే మాకు కూడా గౌరవమే. ప్రతీరోజు ఈ కేసుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీస్తున్నారు. కొంతమంది కావాలనే ఈ కేసు విషయంలో రాజకీయం చేస్తున్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి సోషల్ మీడియాలో పోస్టులు పెడతున్నారు. సోషల్ మీడియాలో



మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై దృష్టి సారించం:



## వేసవిలో పశువులకు మంచినీటి కొరత రానీయొద్దు

- ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురం, మహానాడు:** మండలం వెంకంపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో పశువులకు నిర్మించ తలపెట్టిన మంచినీటి తొట్టెలకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువులకు వేసవిలో నీటిఎద్దడి లేకుండా ఉండేందుకు వీటి నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. వీటిని నియోజకవర్గం పరిధిలోని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పశువుల మంచినీటి తొట్టెలు, గోశాలలు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం వేసవిలో పశువులకు నీటి ఎద్దడి లేకుండా వాటికి అవసరమైన మంచినీటి తొట్టెలను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**అంకభూపాలపురం, మహానాడు:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం



పంచాయతీలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు సమస్యలు తెలిపారు. సమస్యలను వీలైనంత త్వరలోనే పరిష్కరించాలని అక్కడ ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్, ఎమ్మార్వో హమీద్ మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, చుంచు శ్రీనివాసులు, బక్కమంతల మాల్యాద్రి, ప్రగడ మోహన్, శిగిరి కొండారెడ్డి, అధికారులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



చీరాల నియోజకవర్గంలోని గవినివారిపాలెం గ్రామం, వేటపాలెం మసీ సెంటర్ నందు, చీరాల పట్టణం 18,19 వార్డ్ నందు, చీరాల మండలం రామకృష్ణాపురం నందు, వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో శివాలయం దగ్గర "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారికి పెన్షన్లను పంపిణీ చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నాసాలో దువ్వాడ నారాయణ ఒలింపియాడ్ విద్యార్థుల ఘనత

నాసా(లిటరేచర్ విభాగంలో)01-04-2025. దువ్వాడ నారాయణ ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ప్రపంచ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారని, పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాజేష్ ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి



అరుదైన ఘనత సాధించిన తమ విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో, ఎంతో కృషి, పట్టుదలతో, తమ ప్రతిభను కనపరిచారని, తెలియజేసారు. విజేతలైన విద్యార్థులు....

భాను సాత్విక్, కృష్ణ కౌశిక్, శ్రీ కార్తీక్, రోహిత్, నిర్మల్ వర్మ లను అభినందించారు. ఏ జి ఎం రాజకుమార్ , హై స్కూల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ , డీన్ తిరుపతి రావు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.







# సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి

- సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి
- టెస్టుల పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదు
- వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో ఎన్ఎంసీ ప్రకారం ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి
- పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలి
- నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులకు అభినందనలు
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, మహానాడు:** వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది.

ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ జి. సుజాత, డాక్టర్ కె. వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ డి. శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి. మల్లేశ్వరీ ల చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, ఈ నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీంతో వైద్యుల పనితీరుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు.

విదేశాల్లో ఉన్న వైద్యుల విషయం లో కొంత సమస్య ఉన్నప్పటికీ వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.

వైద్యులు నైతిక విలువలు పాటించాలని, అవసరం ఉన్నా లేకపోయినా యాంటిబయోటిక్స్ వాడించడం, టెస్ట్ లు పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదన్నారు. నేడు వైద్య వృత్తి వ్యాపారమైందన్న విమర్శలకు చెక్ పెట్టాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. అయితే కొంత మంది రోగులు, వారి బంధువులు ఎక్కువ టెస్ట్ లు రాసి, ఎక్కువ మందులు రాసిన వారే మంచి వైద్యులన్న ఆలోచన లో ఉన్నారని, వారు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు.

నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని, అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యం అందించాలన్నారు. ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటారని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు.

నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కాల్వకొల్లు వెంకట సుబ్బ నాయుడు, డాక్టర్ దుగ్గమాటి శ్రీహరిరావు, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావుబాబు, డాక్టర్ చుండూరి మల్లీశ్వరి లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, ఏపీఎంసీ రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, ఎన్టీయర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.






## హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం

- కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చినపుడు వన్య ప్రాణులు కనపడలేదా?
- కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే
- హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రాన్ని హెచ్‌సీయూ భూముల వ్యవహారం కుదిపేస్తోంది. హెచ్‌సీయూ భూముల వేలంపై వర్సిటీ విద్యార్థులతో పాటు ఇతర పార్టీల నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే హెచ్‌సీయూ భూములు తమవే అని ప్రభుత్వం చెబుతోంది.

తాజాగా ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వరరావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

కేబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్టానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాము ఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని, బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## పద్మావతీ.. సీఐడీ విచారణకు హాజరుకండి!

- 7, 8 తేదీల్లో ఉదయం 10 గంటలకు విచారణాధికారి ముందు విచారణకు హాజరు కావాలి
- విచారణకు సహకరించకపోతే మధ్యంతర రక్షణ రద్దు
- రఘురామ టార్చర్ కేసులో డాక్టర్ పద్మావతికి సుప్రీం హెచ్చరిక



**ఢిల్లీ:** నాటి నర్సాపురం ఎంపి, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో తప్పుడు మెడికల్ రిపోర్ట్ ఇచ్చినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ పద్మావతి సీఐడీ విచారణకు హాజరుకావాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 15కివాయిదా వేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ కె.విశ్వనాథమ్‌ల ధర్మాసనం పద్మావతికి కీలక ఆదేశాలు జారీ చేసింది. 7,8 తేదీల్లో ఉదయం 10 గంటలకు విచా రణాధికారి ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించకపోతే మధ్యంతర రక్షణ రద్దు అవుతుందని హెచ్చరించింది. డాక్టర్ ప్రభావతి విచారణకు ఎలా సహకరించడం లేదో..ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థలూథ్రా సాక్ష్యాలతో సహా కోర్టుముందు ఉంచారు.

## రేవంత్ ప్రభుత్వం రియల్‌ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించిందా?

- హెచ్ సీయూ భూముల అమ్మకంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి తెలంగాణ ప్రధాన అధికార ప్రతినిధి & మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్

**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గచ్చిబౌలిలోని హైదరాబాద్ యూనివర్సిటి సమీపంలో ఉన్న 400 ఎకరాల విలువైన భూములను విక్రయించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థుల నుండి విస్తృతంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.



ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల భద్రత, వారి హక్కుల రక్షణ. కానీ, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని పూడ్చేందుకు ప్రభుత్వ భూములను అమ్మాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. భూములను అమ్మడం ద్వారా ప్రభుత్వానికి అస్తిత్వం ఎలా లభిస్తుంది అని సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హెచ్ సీయూలో భూముల అమ్మకానికి వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ దిశగా, ప్రజల ప్రయోజనాలను రక్షించే లక్ష్యంతో విద్యార్థులు నిరసన తెలిపారని, అయితే పోలీసులు విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని ఎన్.వి. సుభాష్ మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఆయన ఖండించారు. దీన్ని ప్రజాస్వామిక హక్కులపై చేయబడిన అనాగరిక దాడిగా ఆయన పరిగణించారు. ఈ సందర్భంగా.. చరిత్రను స్మరించుకుంటూ, 2007-08లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూమిని ఢిల్లీ కి చెందిన రియల్ ఎస్టేట్ డెవలపర్‌కు అప్పగించాలని ప్రయత్నించిందని.. అప్పటికీ రేవంత్ రెడ్డి TDP నాయకుడిగా ఈ ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించారని.. మరి ఇప్పుడు ఎందుకు ఆయన భిన్నంగా వ్యవహరిస్తున్నారని సుభాష్ ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే వారు ఇప్పుడు తన గత నిర్ణయాలను వదిలి ఆర్థిక అవసరాల పేరుతో ప్రజల భూమిని అమ్మడానికి ముందుకు వస్తున్నారా? అని సుభాష్ ప్రశ్నించారు.

బిజెపి ప్రజా ఆస్తుల విక్రయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని సుభాష్ వెల్లడించారు. ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఉండాలి. కానీ ఇలా పబ్లిక్ అసెట్స్‌ను వేలం వేసి ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడాలని పాలకులు భావిస్తున్నారంటే, ప్రజలు ఇలాంటి నిర్ణయాలను ఎప్పటికీ మన్నించరని రేవంత్ ప్రభుత్వాన్ని ఎన్.వి.సుభాష్ హెచ్చరించారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025 ||

## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ కొత్త విగ్రహాలకు ఏర్పాట్లు : పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్:** సీతాఫలమండీ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని, వివిధ సంస్థలు సద్వినియోగం చేసుకొని మహనీయుల స్ఫూర్తి ప్రజలకు చేరేలా కృషి చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు.

సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ నాయకుడు జి. చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ ప్రతినిధులు పద్మారావు గౌడ్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. వారిని ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అభినందించారు. అణగారిన వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తమ ప్రయత్నాలు అందరికీ చేర్చడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ పేదల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో నేతలు గడ్డం ప్రసాద్, చలపతి, గిరి, కృష్ణ, లలిత, రాజేశ్వర్ రావు, గోవర్ధన్, విద్య తదితరులు పాల్గొన్నారు.

# గో మాతల నరకయాతన

- **'గో సంపదను' రక్షించుకోలేని ప్రభుత్వాలు దేవాలయాలకు, హిందువులకు ఇంకేం భద్రత, రక్షణ కల్పిస్తారు?**
- **ఇలా అయితే ఇంక దేశాన్ని ఏం రక్షిస్తారు?**

(సిహెచ్‌విఎస్ శర్మ)

చూస్తున్నారా...బాధగా ఉంది కదా...

కళ్ళంబడి నీళ్ళు వస్తున్నాయి కదా...

మన తల్లి 'గో మాతలను' ఎంత కర్కశంగా, పాశవికంగా, చిత్ర హింసలకు గురి చేస్తూ తరలిస్తున్నారో. చాలా బాధగా ఉంది కదా. మనుషిని కూడా ఇలాగే హింసించి చంపుకుతినే ఏదైనా ఒక జీవిని ఈ సృష్టిలో ఆ భగవంతుడు సృష్టించి ఉన్నట్లయితే, ఆ జీవి ఈ మనిషిని కూడా ఈ 'గో మాతలను' ఎలా హింసించి చంపుకు తింటున్నారో అలాగే బ్రతికుండగానే హింసించి చంపుకు తింటూ ఉంటే అప్పుడు తెలుస్తుందేమో ఈ నర రూప రాక్షసులకు ఆ 'గో మాతలు' అనుభవించే నరకయాతన.

గో హత్యలు చేసిన వారు ఏనాటికైనా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. ఈ రోజున నాకేమవ్వలేదు అనుకుని విర్రవీగవచ్చు కానీ కర్మ అనేది ఒకటి ఉంటుంది ఆకర్మకు ఎవ్వరూ అతీతులు కారు. వారు ఎంతటి హోదాలో ఉన్నా, ఎంతటి గొప్ప వారైనా సరే తప్పించుకోలేరు. ఆ కర్మను అనుభవించి తీరాల్సిందే.

మన హిందూ దేశంలో 'గోమాతల' హత్యలు నిరంతరం యధేచ్ఛగా జరుగుతున్నాయి. ఈ గో హత్యలకు సంబంధించిన వార్తలను మనము ఎన్నో వార్తా మాధ్యమాలలో చూస్తున్నాము, వింటూ ఉన్నాము. 'గోమాతల' హత్యలను ఆపాలి, అందుకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురావాలి, అమలు చేయాలి, 'గోమాతలను' హత్య చేసిన వారిని యావజ్జీవ జైలు శిక్షలు వేసి అయినా సరే ఈ 'గోమాతల' హత్యలను ఆపటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణను రూపొందించుకుని అమలు చేయాలి.

ఎంతో కాలం నుంచి గో హత్యల మీద అనేక మంది, గో రక్షక సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సాధువులు, స్వామీజీలు, పీఠాధిపతులు, అనేకానేక హిందు సంఘాలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా, ర్యాలీలు చేసినా, ఆందోళనలు, పోరాటాలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదు. ఎందుకు పట్టించుకోవటం లేదో అర్థం కావటం లేదు. ఈ హిందూ దేశంలో హిందూ దేవాలయాలకు, హిందూ సమాజం అత్యంత దైవ సమానంగా ఆరాధించుకునే గో సంపదకు రక్షణ లేకుండా పోయింది.

ఈ హిందూ దేశంలో హిందువులు తమకు అన్ని విధాలుగా రక్షణ, భద్రత కల్పించేది ఒక్క బి జె పి అని నరనరాల్లో విశ్వసిస్తారు కదా మరి బి జె పి కేంద్రంలో అధికారంలోనే ఉంది కదా... మరి ఏం చేస్తున్నది. ప్రతి రాష్ట్రంలో కూడా బి జె పి నాయకులు ఉన్నారు మరి వీళ్ళేం చేస్తున్నారు.

అలాగే విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇంకా అనేక హిందూ సంఘాలు కూడా ఉన్నాయి కదా మరి వీళ్ళందరూ ఏం చేస్తున్నారు? గో హత్యలను ఆపలేరా? ఈ హిందూ దేశంలో 'గో సంపదను' రక్షించుకోలేని, కాపాడుకోలేని ప్రభుత్వాలు దేవాలయాలకు, హిందువులకు ఇంకేం భద్రత, రక్షణ కల్పిస్తారు? ఇలా అయితే ఇంక దేశాన్ని ఏం రక్షిస్తారు అనే సందేహం కూడా కలుగుతుంది.

అటువంటి సందేహాలకు తావివ్వకుండా ప్రభుత్వాలు గోహత్యలను చేసే వారిని ఉక్కుపాదంతో తొక్కి నారతీయాలి. అటువంటి వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలి.

గో హత్యలను ఆపకపోతే దేశానికి అరిష్టం, అనర్థం జరుగుతుంది. అల్లకల్లోలాకు దారితీస్తుంది. దేశం అధోగతి పాలవుతుంది, దేశంలో శాంతి అనేదే లేకుండా పోతుంది. కొట్టుకు చస్తారు, చస్తున్నారు కూడా. ఎవరు నమ్మినా నమ్మకపోయినా ఇదైతే ముమ్మాటికీ నిజం దేశానికి ఈ అరిష్టం, అనర్థం మాత్రం ఖచ్చితంగా జరుగుతుంది. దరిద్రం చుట్టుకుంటుంది అని గ్రహించాలి.

'గో సంపదను' చంపుకుని తింటున్న దేశాలను చూడండి. అవి ఏవైతే ఉన్నాయో ఆయా దేశాలు అన్నీ కూడా ఎంతగా అలమటిస్తున్నాయో, అడుక్కుతింటున్నాయో. వాళ్ళల్లో వాళ్ళే కొట్టుకు



చస్తున్నారు, ఒకళ్ళనొకళ్ళు దుర్మార్గంగా చంపుకుంటున్నారు, అర్థికంగా కుంగిపోయి దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నారు, ఆయా దేశాల మధ్య బాంబుల మోతలు, యుద్ధాలు, శవాల గుట్టలు, దేశాలకు దేశాలే శ్మశాన దిబ్బలుగా మారిపోవటాన్ని మనం చూస్తూనే ఉన్నాం. జరుగుతున్నది కూడా ఇదే.

ఇంకా అనేకానేక సమస్యలతో ప్రశాంతత లేకుండా ఆయా దేశాల ప్రజలు బిక్కు బిక్కుమనుకుంటూ క్షణక్షణం ప్రాణ భయంతో చస్తూ, బ్రతుకుతూ ఉండటం కూడా మనం చూస్తూనే ఉన్నాము. గో హత్యలు మన భారతదేశంలో కూడా రహస్యంగాను, బహిరంగంగాను, భయం లేకుండా విచ్చలవిడిగా జరుగుతున్నాయి. అందుకే మన దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా ప్రశాంతత అనేది లేకుండా కొట్టుకోవటం, చంపుకోవటం, అసాంఘీక కార్యక్రమాలు ఎక్కువైపోవటం, మనుషుల్లో వైషమ్యాలు పెరగటం, అశాంతికి దారి తీయటం మొదలైన విపత్కర పరిస్థితులను చూస్తూ ఉన్నాం.

కావున అటువంటి బాధాకరమైన పరిస్థితులు రాకుండా ఉండాలంటే మనము తప్పని సరిగా 'గో సంపదకు', 'హిందూ దేవాలయాలకు' రక్షణ, భద్రత కల్పించి కాపాడుకోవాలి. దేశం బాగుండాలంటే 'గో మాత' కంట తడిపెట్టకూడదు. గో సంపదల హత్యలకు పాల్పడిన వారిని తక్షణమే అత్యంత కఠినంగా శిక్షించాలి, యవజ్జీవ శిక్షలు విధించాలి, దేశ బహిష్కరణ చేయాలి.

ఈ విధమైన చట్టాన్ని తీసుకు వచ్చి అత్యంత కఠినంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలి. 'గో సంపదను' మన భారత దేశపు జాతీయ ప్రాణిగా గుర్తించాలి. ఆలస్యం చేయకుండా వెంటనే ప్రకటించాలి. ఈ విషయంలో అన్ని రాష్ట్రాలలోని బి జె పి నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకు రావాలి.



వెలిగండ్ల : కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు పీ.సీ పల్లి మండలం దివాకరపురంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ రిలయన్స్ కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపనకు విరివిగా పాల్గొనాలని వెలిగండ్ల మండలం గుడిపాటి పల్లి గ్రామంలో ప్రచారం చేయుచున్న రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, చిలకల వెంకటేశ్వర రెడ్డి గోన ప్రతాప్ కుమార్ , కొండ్రు భాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతి రెడ్డి, చౌడారెడ్డి .



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోవెలకుంట్ల మండలం, అమడాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, వృద్ధులు, దివ్యాంగులు, మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులను ఆత్మీయంగా పలకరించి.. వారికి ఇంటి వద్దే ఫించన్లు అందజేసిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో మంగళవారం పంచ ప్రాధాన్యాలు కార్యక్రమంలో భాగంగా పశువులకు నీటి తొట్టెలు పథకానికి పాడేరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ ఢ ఎక్స్ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్‌తో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని పథకాన్ని ప్రారంభించారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్‌లతో పేదల బ్రతుకులకు ఆసరా

- **పించన్లు పంపిణీ చేసిన కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం**

**రామచంద్రపురం:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో కూటమి ప్రభుత్వం పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. మంగళవారం ఆయన ఇంటింటికి పింఛన్ల కంపెనీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

చప్పిడివారి సావరం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, అర్హులందరికీ కూటమి ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. ఈ ఏప్రిల్ మాసం నుంచి దివ్యాంగ విద్యార్థులకు నేరుగా వారి ఖాతాలకే పింఛను సొమ్ము అందేలా డైరెక్ట్ బెనిఫిట్



ట్రాన్సఫర్ పద్ధతిలో చర్యలు తీసుకున్నారని అన్నారు. భర్త చని పోయిన మహిళలకు కూడా వారి పింఛన్ వెంటనే అందేలా కృషి జరుగుతుందన్నారు.

## టీడీపీ కృషి ఫలితం.. వక్ఫ్ జేపీసీ నివేదికలో ఐదు ముఖ్య సవరణలు

(కృష్ణ)

రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నియమించిన కమిటీ ప్రతిపాదించిన 5 కీలకమైన సవరణలను జేపీసీ(జాయింట్ పార్లమెంటు కమిటీ) ఆమోదించి, తమ నివేదికలో పొందుపరిచింది.

### 1. ప్రతిపాదిత సవరణ

వాడుక ద్వారా వక్ఫ్ – "వాడుక ద్వారా వక్ఫ్" నిర్వచనాన్ని తెలియజేసే సెక్షన్ 3(r)(i)ని తొలగించాలని ప్రతిపాదించారు.

**జేపీసీ ద్వారా స్వీకరించబడిన మార్పు/సవరణ**

జేపీసీ సెక్షన్ 3(r)(i) చివర ఈ క్రింది నిబంధనను ప్రతిపాదించింది: "వాడుక ద్వారా వక్ఫ్‌గా, 2025 వక్ఫ్ (సవరణ) చట్టం ప్రారంభానికి ముందు లేదా ఆ రోజున నమోదు చేయబడిన ప్రస్తుత వాడుక ద్వారా వక్ఫ్ ఆస్తులు, పూర్తిగా లేదా కొంత భాగం వివాదంలో ఉంటే లేదా ప్రభుత్వ ఆస్తి అయితే తప్ప, వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయి."

**(వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక పేజీ నం.56 & 409)**

**సవరణ ప్రభావం**

వాడుక ద్వారా వక్ఫ్‌ను వక్ఫ్ నిర్వచనం నుండి తొలగించడం భవిష్యత్తులో జరిగే వాటికి వర్తిస్తుందని సవరణ నిబంధన స్పష్టంగా పేర్కొంది. అంటే, "వాడుక ద్వారా వక్ఫ్"గా ఇప్పటికే నమోదు చేయబడిన ప్రస్తుత వక్ఫ్ ఆస్తుల కేసులు తిరిగి తెరవబడవు మరియు వాటికి వక్ఫ్ దస్తావేజు లేనప్పటికీ, వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయి.

మొత్తం వక్ఫ్ ఆస్తులలో దాదాపు 40 నుండి 50% వరకు వాడుక ద్వారా వక్ఫ్ వర్గంలోకి వస్తాయి. అనేక మసీదులు, స్మశాన వాటికలు, అషూర్-ఖానాలు, దర్గాలు, ఈద్గాలు మొదలైనవి అనాదిగా మతపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతున్నాయి. ఈ సంస్థలు మరియు వాటి ఆస్తులు వాడుక ద్వారా వక్ఫ్ పరిధిలోకి వస్తాయి. వాటిలో చాలా వాటికి వక్ఫ్ దస్తావేజులు లేవు. ఇప్పుడు ఇవన్నీ జేపీసీ ప్రతిపాదించిన సవరణ ద్వారా రక్షించబడ్డాయి.

### 2. ప్రతిపాదిత సవరణ

నిర్ణయం కోసం కలెక్టర్‌కు సూచన – సెక్షన్ 3C (2)ని చేర్చాలని ప్రతిపాదించారు – "అటువంటి ఆస్తి ప్రభుత్వ ఆస్తి కాదా అనే ప్రశ్న తలెత్తితే, దానిని అధికార పరిధి కలిగిన కలెక్టర్‌కు సూచించాలి. అతను తగిన విచారణ జరిపి, ఆ ఆస్తి ప్రభుత్వ ఆస్తి కాదా అని నిర్ణయించి, తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలి."

**జేపీసీ ద్వారా స్వీకరించబడిన మార్పు/సవరణ**

జేపీసీ ఈ క్రింది మార్పును ప్రతిపాదించింది – కొత్తగా ప్రతిపాదించిన సెక్షన్ 3C(2)లో, "ప్రభుత్వ ఆస్తి" అనే పదాల తర్వాత, "దానిని అధికార పరిధి కలిగిన కలెక్టర్‌కు సూచించాలి, అతను తగిన విచారణ జరుపుతాడు" అనే పదాలకు బదులుగా, "రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా కలెక్టర్ స్థాయికి మించిన అధికారిని నియమించవచ్చు, అతను చట్ట ప్రకారం విచారణ నిర్వహిస్తాడు" అనే పదాలను చేర్చాలి.

(వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక పేజీ నం.412)

**సవరణ ప్రభావం**

ఏదైనా ఆస్తి ప్రభుత్వ ఆస్తి కాదా అని నిర్ణయించే అధికారాన్ని అధికార పరిధి కలిగిన జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి.

ప్రస్తుతం అనేక వివాదాలు పెండింగ్‌లో ఉన్నాయి మరియు భవిష్యత్తులో కూడా ఒక నిర్దిష్ట ఆస్తి వక్ఫ్‌కు చెందినదా లేదా ప్రభుత్వానికి చెందినదా అనే వివాదాలు తలెత్తవచ్చు. కాబట్టి, జిల్లా



కలెక్టర్‌కు ఈ నిర్ణయాధికారం ఉండకూడదు. న్యాయ ప్రపంచంలో ఇది స్థిరపడిన మరియు ఆమోదయోగ్యమైన సూత్రం – ఎవరూ తమ సొంత కేసులో న్యాయమూర్తి కాకూడదు. "నెమో జుడెక్స్ ఇన్ కాసువా సువా" అనేది సహజ న్యాయ సూత్రాలలో ఒకటి. ఈ సూత్రం ప్రకారం, వివాదాన్ని పరిష్కరించేటప్పుడు నిర్ణయాధికారులు నిష్పాక్షికంగా మరియు పక్షపాతం లేకుండా ఉండాలి.

ఇప్పుడు అది సరిచేయబడింది. వక్ఫ్ బోర్డు ప్రభుత్వ ఆస్తిపై తప్పుడు వాదనలు వేస్తే విచారణ జరిపేందుకు అధికారిని నియమించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వదిలివేయాలని కమిటీ నివేదించింది.

### 3. ప్రతిపాదిత సవరణ

ట్రిబ్యునల్ నిర్మాణం – సెక్షన్ 83 (4)ని సవరించడం ద్వారా ట్రిబ్యునల్‌లో ఇద్దరు సభ్యులు మాత్రమే ఉంటారని, ముస్లిం చట్టం మరియు న్యాయశాస్త్రంపై పరిజ్ఞానం ఉన్న మూడవ సభ్యుడు ఉండడని ప్రతిపాదించారు.

**జేపీసీ ద్వారా స్వీకరించబడిన మార్పు/సవరణ**

జేపీసీ సెక్షన్ 83లోని ఉప-విభాగం (4)కి సవరణలను ప్రతిపాదించింది. "రెండు" అనే పదాన్ని "ముగ్గురు" సభ్యులుగా మార్చారు మరియు (సి) అనే అంశాన్ని చేర్చారు – "(సి) ముస్లిం చట్టం మరియు న్యాయశాస్త్రంపై పరిజ్ఞానం ఉన్న ఒక సభ్యుడు."

**(వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక పేజీ నం.424 & 425)**

**సవరణ ప్రభావం**

ఇప్పుడు, ట్రిబ్యునల్ నిర్మాణం సరైనది – దీనిలో ముస్లిం చట్టాలపై పరిజ్ఞానం ఉన్న సభ్యుడు ఉన్నాడు మరియు ట్రిబ్యునల్ ఇప్పుడు ఇద్దరు సభ్యుల సంస్థకు బదులుగా ముగ్గురు సభ్యుల సంస్థగా మారుతుంది. ముస్లిం సభ్యుడిని ఉంచడంతో, న్యాయం అందించే వ్యవస్థపై మరియు వక్ఫ్ ట్రిబ్యునల్‌పై ముస్లిం సమాజంలో విశ్వాసాన్ని పెంచుతుంది.

వక్ఫ్ ట్రిబ్యునల్ సమాచారంతో కూడిన నిర్ణయాలు, సాంస్కృతిక సున్నితత్వం, సమాజ ప్రాతినిధ్యం, సమతుల్య న్యాయం మరియు సమర్థవంతమైన వివాద పరిష్కారాన్ని నిర్ధారించగలదు. వక్ఫ్ ట్రిబ్యునల్ నిర్మాణంలో ముస్లిం చట్ట నిపుణుడిని చేర్చడం, ఆర్టికల్ 26లో ఆదేశించినట్లుగా వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిపాలనకు పునాది అయిన ఇస్లామిక్ విశ్వాసం మరియు సంస్కృతి చట్రంతో ట్రిబ్యునల్ నిర్ణయాల పొందికకు కీలకంగా మారుతుంది.

### 4. ప్రతిపాదిత సవరణ

పరిమితి చట్టం వర్తించకపోవడం – సెక్షన్ 107ని తొలగించడం. ఈ రక్షణ లేకుండా, వక్ఫ్ ఆస్తులు ప్రతికూల స్వాధీన దావాలకు (ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆక్రమణలు) మరియు పరిమితి చట్టం ఆధారంగా ఇతర చట్టపరమైన సవాళ్లకు గురయ్యే అవకాశం ఉంది.

**జేపీసీ ద్వారా స్వీకరించబడిన మార్పు/సవరణ**

జేపీసీ సెక్షన్ 107ని పూర్తిగా తొలగించకుండా సవరించింది. కొత్తగా సవరించిన సెక్షన్ 107 ఇలా ఉంది – "2025 వక్ఫ్ (సవరణ) చట్టం ప్రారంభమైన తేదీ నుండి, 1963 పరిమితి చట్టం (1963లో 36), వక్ఫ్‌లో ఉన్న స్థిరాస్తికి సంబంధించిన ఏదైనా దావా లేదా ఆసక్తికి సంబంధించిన ఏదైనా చర్యకు వర్తిస్తుంది."

(వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక పేజీ నం.427)

**సవరణ ప్రభావం**

పెండింగ్‌లో ఉన్న వ్యాజ్యాలు మరియు దావాలకు 1963 పరిమితి చట్టం యొక్క రెట్రోస్పెక్టివ్ వర్తింపు లేదు. ఈ మార్పుతో, ప్రతికూల స్వాధీన దావాల సంభావ్య వాదనలు చాలా వరకు తగ్గుతాయి. జేపీసీ చేసిన సవరణ వ్యాజ్యాలకు 1963 పరిమితి చట్టం యొక్క భవిష్యత్ వర్తింపుకు హామీ ఇస్తుంది.

### 5. ప్రతిపాదిత సవరణ

ఆరు నెలల్లో వక్ఫ్ నమోదు – ప్రతిపాదిత సెక్షన్ 36(10) – ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం నమోదు చేయని ఏదైనా వక్ఫ్ తరపున ఏదైనా హక్కును అమలు చేయడానికి, 2024 వక్ఫ్ (సవరణ) చట్టం ప్రారంభమైన తేదీ నుండి ఆరు నెలల గడువు ముగిసిన తర్వాత, ఏ కోర్టులోనూ దావా, అప్పీల్ లేదా ఇతర చట్టపరమైన చర్యలు దాఖలు చేయబడవు, విచారించబడవు లేదా పరిష్కరించబడవు.

**జేపీసీ ద్వారా స్వీకరించబడిన మార్పు/సవరణ**

కమిటీ సెక్షన్ 36లోని ఉప-విభాగం (10)కి ఒక నిబంధనను ప్రతిపాదించింది – "దరఖాస్తుదారుడు ఆ గడువులోపు దరఖాస్తు చేయకపోవడానికి తగిన కారణం ఉందని కోర్టుకు ఆమోదయోగ్యంగా తెలియపరిస్తే, ఈ ఉప-విభాగం కింద పేర్కొన్న ఆరు నెలల గడువు తర్వాత కూడా అటువంటి దావా, అప్పీల్ లేదా ఇతర చట్టపరమైన చర్యలకు సంబంధించి కోర్టు దరఖాస్తును స్వీకరించవచ్చు."

(వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక పేజీ నం.418 & 419)

**సవరణ ప్రభావం**

సవరణతో, వక్ఫ్ ఆస్తుల నమోదును పూర్తి చేయడానికి మరియు ఆరు నెలల కంటే ఎక్కువ ఆలస్యం జరిగితే ప్రాతినిధ్యం వహించడానికి సంబంధించిన వారికి/సంస్థలకు తగిన సమయం ఇవ్వబడుతుంది. ఇప్పుడు, ఆరు నెలల గడువు తర్వాత కూడా దావాలు దాఖలు చేయడానికి అనుమతించబడుతుంది.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు జనతా దల్ యునైటెడ్ తెలుగు దేశం పార్టీ వంటి కీలక NDA మిత్రపక్షాలు తమ లోక్‌సభ ఎంపీలందరికీ సభలో హాజరు కావాలని WHIP జారీ చేశాయి. NDA మిత్ర పక్షాలు బిల్లుపై మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి బిల్లు సులభంగా ఆమోదించబడుతుంది.

## ఏప్రిల్ నుంచి ఆయుష్మాన్ భారత్

# వయో వందన స్కీం

ఏప్రిల్ నుంచి ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీం అమలు కానుంది. ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేయనుంది కేంద్ర ప్రభుత్వం. ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీంఅమలు కానుంది. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం ఫ్రీగా రూ.5 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించనుంది.

ఇందులో ఉచిత చికిత్సతో పాటు సర్జరీలు, మెడిసిన్ అందించనుంది. ఈ పథకం అమలుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య అధికారులు 416 నెట్వర్క్ ఆసుపత్రిలోకు తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆరోగ్య బీమా ఎన్నో ఆసుపత్రులు లింక్ అయి ఉన్నాయి. ప్రభుత్వం నేరుగా ఆస్పత్రులకు బిల్లు చెల్లిస్తుంది. అయితే దీనికి ముందుగా ఆయుష్మాన్ భారత్ యోజనాలలో ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

అప్పుడే ఈ పథకం లబ్ధి పొందుతారు. అయితే ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అన్ని చికిత్సలు అందిస్తారు. కానీ కాస్మోటిక్ సర్జరీ, డెంటల్, ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్, ఒబెసిటీ, మానసిక సమస్యలకు మాత్రం చికిత్స అందించారు.

ఈ పథకం ద్వారా ఏడాదికి ఐదు లక్షలు ఆరోగ్య బీమా అందిస్తారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన 2025 నిరుపేదకి కుటుంబాలకు 70




ఏళ్ళు దాటిన సీనియర్ సిటిజన్లో కూడా దీనికి అర్హులు. ఇది వరకు వయస్సు పెద్ద ఉన్నవారికి ఆరోగ్య బీమా ప్రైవేటు రంగాలు అవకాశం ఇచ్చేవి కావు.

**వీలు మాత్రమే అర్హులు ..**

ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ యోజనలో భారత్ శాశ్వత నివాసితులై ఉన్నవారు మాత్రమే అర్హులు.

సీనియర్ సిటిజెన్‌లు 70 ఏళ్లు పైబడిన వారు కూడా అర్హులు, వీళ్ళు కార్డు కలిగి ఉండాలి.

ఆదాయం అర్బన్, రూరల్ ఏరియాలకు నిర్దేశిత ఆదాయ పరిమితిని మించి ఉండకూడదు.

ఆయుష్మాన్ భారత్ యోజన కార్డు కలిగి ఉంటే ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమాను పొందుతారు. ఉచిత చికిత్సలు పొందుతారు. ఉచితంగా మెడిసిన్స్ అందిస్తారు. ఎమర్జెన్సీ ఇతర సర్వీసులు కూడా పొందుతారు. ఇవన్నీ నిరుపేద కుటుంబాలకు వర్తిస్తాయి.

మీరు కూడా ఈ ఆయుష్మాన్ భారత్ యోజన పొందాలంటే అధికారిక వెబ్‌సైటులో దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. అక్కడ మీ ఆధార్ కార్డు ఇతర వివరాలు నమోదు చేసి వెరిఫికేషన్ చేస్తే ఆధార్ కార్డు పొందుతారు.

\- మల్లిన రాధాకృష్ణ

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, ఏప్రిల్ 2025 ‖










# పేదల కోసం సంపద సృష్టిస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.

## అసమర్థ ప్రభుత్వంలో అప్పులే మిగిలాయి

గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశాం. రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారు. రూ.10 లక్షల కోట్ల అప్పు వార సత్వంగా వచ్చింది. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలి. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , నేనూ , బీజేపీ జతకట్టాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

## పేదలకు ఆర్థిక భరోసా

కొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోంది. ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయే వారు. అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇవ్వలేదు. కానీ మన ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం





కల్పించాము. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు. వీరికి పింఛను ఆపేస్తే ప్రభుత్వానికి రూ. 74 కోట్లు మిగులుతుంది. కానీ పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ఆ సొమ్ము చెల్లిస్తున్నాము. అలాగే మూడు నెలలకూ పింఛను తీసుకోనివారు 16 వేలమంది ఉన్నారు. వారికీ రూ. 14 కోట్లు చెల్లిస్తున్నాం.

భర్త చనిపోయిన భార్యకు వెంటనే పింఛను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. పింఛన్లు పంపిణీని టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. పింఛను ఇంటికి తెస్తున్నారా లేదా, మర్యాదగా ఇస్తున్నారా లేదా అనే దానిపై నేను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాను. తెలంగాణ-రూ.2,016, తమిళనాడు-రూ. 1000, కేరళ-రూ.1600 , కర్ణాటక-రూ.600, యూపీ, ఒడిశాలో రూ. 500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. సంక్షేమం ఇవ్వలేదనే వారికి ఇదే సమాధానం.

## ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్

రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టాం. నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తాం. ఏపీ జీవనాడి పోలవరం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు మంజూరు చేసింది. విశాఖకు రైల్వే జోన్ వస్తోంది. గత ఐదేళ్లు రోడ్లు ఎలా ఉన్నాయో చూశారు. ఆ గుంతల రోడ్లలో ఆస్పత్రికి వెళ్తూ దారి మధ్యలోనే గర్భిణీ డెలివరీ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి.

ఇప్పటికే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. భవిష్యత్ లో రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయి. ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్ లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలండర్లు ఏడాదికి 3 ఇస్తున్నాం. కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు వేస్తాం. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఈనెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారినందుకు ఎంతో గర్వంగా ఉంది.

## అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు

47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలో ఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఇది నాకు ప్రజలిచ్చిన అరుదైన గౌరవం. ఏ నాయకుడికి ఈ అవకాశం దొరకలేదు. పేదరికం లేని సమాజమే నా ఆశయం. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమం రూపొందించాం. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతి కొరకు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన వారు బంగారు కుటుంబంగా




పరిగణించబడతారు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం సహా ఎవరూ పుట్టుకతోనే గొప్ప వారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛను, మంచి నీటి కుళాయి, కరెంటు, మరుగుదొడ్లు, డ్రైనేజ్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.

## మార్గదర్శులకు సీఎం అభినందన

పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసుకోనున్నారు.

## పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు

పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు.

నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్సీపీ కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ. 9 కోట్ల 10 లక్షల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్ కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు-కారంచేడు-ఇంకొల్లు-చినగంజాంలో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## పోలీస్ అయ్యి ప్రజలను రక్షించాలి

కొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు సీఎం వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సీఎం అడిగారు. భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామను కుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సీఎం సూచించారు. చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఇష్టపడి చదువుకోవాలి

మరో లబ్ధిదారు బత్తుల జాలమ్మ గృహానికి వితంతు పెన్షన్ పంపిణీ చేశారు. జాలమ్మ ఇల్లు శిథిలావస్థకు చేరడంతో చూసి చలించిపోయిన సీఎం వెంటనే గృహాన్ని మంజూరు చేయడంతో పాటు గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కునేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏం చదవు కుంటున్నావని జాలమ్మ చిన్నకుమారుడుని ప్రశ్నించగా.. పదవ తరగతి మధ్యలో నిలిపేశానని చెప్పారు. చదువుకుంటావా అని సీఎం అడగ్గా...చదువు రాదు అని అతను తిరిగి సమాధానం ఇచ్చాడు. ఎందుకు రాదు, మేమంతా వచ్చి చదువుకున్నామా, ఇష్టపడి చదవు కున్నాం అని అన్నారు. చదవు రాదని మనసులో పడితే రాదని, వస్తుందంటే వస్తుందని అన్నారు. ఎప్పుడూ గొర్రెలు మేపడమే కాదు, పై స్థాయికి రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.





# పేదల కళ్లలో ఆనందం చూస్తున్నా

నేను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. 28 రకాల పింఛన్లు ఇస్తున్నాము. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నాం. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే. రూ. 200 పింఛను రూ.2 వేలు చేసింది నేనే.

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 9 గంటలకే 80 శాతం, తొలిరోజే 98 శాతం మందికి పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినం దిస్తున్నాను.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ బుధవారం 02, ఏప్రిల్ 2025 ॥





పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి భేటీ అయ్యారు.

## హెచ్‌సీయు భూములను పరిరక్షించాలి

**- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు**



**ఢిల్లీ:** విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ గచ్చిబౌలి లో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న దని రాజ్యసభలో మంగళవారం సాయంత్రం మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ భూముల్లో చెరువులతో పాటు అరుదైన వృక్ష సంపదతో పాటు పెద్ద సంఖ్యలో జింకలు,నెమళ్లు,పక్షులు ఉన్నాయని,ఇది జీవవైవిధ్యానికి నెలవుగా ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు. అత్యంత విలువైన ఈ భూముల్ని వేలం వేయవద్దంటూ విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు అభ్యర్థిస్తున్నారని, వీటిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

## పీ4కు హైబ్రిడ్ మోడల్‌లో బాబు చేపట్టిన జన్మభూమి స్ఫూర్తితో

# ఉండిలో అభివృద్ధి కార్యక్రమాలు

- **రేపు లేదన్నట్లుగానే యుద్ధ ప్రాతిపదికపై అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన... శరవేగంగా పూర్తి చేసేందుకు కృషి**
- **పది రోజులపాటు పదిమంది ఇబ్బంది పడినా లక్షమంది జీవితాంతం సుఖంగా ఆరోగ్యంగా ఉండాలన్నదే నా సిద్ధాంతం**
- **శాసనసభా ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు**

**ఉండి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో చేపట్టిన జన్మభూమి కార్యక్రమం స్ఫూర్తితో, ప్రస్తుతం ప్రవేశపెట్టిన పీ 4 కి హైబ్రిడ్ మోడల్ లో ఉండి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఈ హైబ్రిడ్ మోడల్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత కచ్చితంగా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పీ 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏమి చేయగలమన్నదానిపై ఒక నిర్ణయాన్ని తీసుకొనున్నట్లుగా ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి 4 విధానం వినూత్నమైన కాన్సెప్ట్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాజంలో అత్యున్నత స్థాయికి వెళ్ళిన పది శాతం మంది, సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం మందిని ఎంపిక చేసుకుని ఆ కుటుంబాల బాగోగులు చూసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలోని అట్టడుగు కుటుంబాలను ప్రభుత్వమే ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. మీ ప్రాంతంలోని ఈ కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్నాయని చెప్పవచ్చునని, మనం మరికొంద మందిని గుర్తించి ఒక పద్ధతి ప్రకారం పీ 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని రఘురామకృష్ణంరాజు అన్నారు.

రేపు లేదన్నట్లుగానే యుద్ధ ప్రాతిపదికపై అభివృద్ధి కార్యక్రమాలు

ఐదేళ్ల పదవీకాలం ఉందని నిదానంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుదామని కాకుండా, రేపు లేదన్నట్లుగానే అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వాటిని పర్యవేక్షిస్తున్నట్లుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధిలోని పాలకోడేరు మండలంలో మంగళవారం నాడు 89.5 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. కాళ్ల మండలంలోను 68.75 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

రోడ్లను పంచాయితీ రాజ్ శాఖలోని ఎన్ఆర్జిఎస్ నిధులతో ప్రారంభించినట్లు పేర్కొన్న ఆయన, గత నెల రోజుల క్రితమే అభివృద్ధి పనులు పూర్తి అయినప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికలు, ఇతర ఆంక్షల కారణంగా ఆలస్యంగా ప్రారంభిస్తున్నట్లుగా తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలన్నీ చాలా చక్కగా జరుగుతున్నాయని, రేపు, ఎల్లుండి నియోజకవర్గంలోని ఇంకా మిగిలిన రెండు మండలాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను చేపట్టనున్నట్లుగా వెల్లడించారు.

### స్వచ్ఛమైన తాగునీరు అందించడమే నా సంకల్పం

ఉండి నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. చుట్టూ గోదావరి నీళ్లు ఉన్న తాగటానికి మాత్రం మంచినీరు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా పరిశ్రమ బాగా అభివృద్ధి చెందడంతో, చేపల, రొయ్యల చెరువుల వ్యర్థాలతో తాగునీరు కలుషితమై ప్రజలు ఎక్కువగా క్యాన్సర్ రోగం బారిన పడుతున్నారని రఘురామకృష్ణంరాజు ఆందోళన వ్యక్తం చేశారు.

ఒకపక్క అభివృద్ధి జరగాలన్న ఆయన, మరోవైపు ప్రజారోగ్యం కూడా ముఖ్యమేనని అన్నారు. కలుషిత జలాల వల్ల ప్రజలు దారుణమైన అనారోగ్యానికి గురికావడమనేది కలత పెట్టే అంశం అన్నారు. ప్రజల అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సిఎస్ఆర్ నిధులతో స్వచ్ఛమైన మంచి నీరును అందించేందుకు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. సిఎస్ఆర్ నిధులను అందజేయడానికి కెనరా బ్యాంక్, ఇంకా వివిధ బ్యాంకింగ్ రంగ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో ఎన్నో మంచి కార్యక్రమాలను కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు.ఇది కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమంలో లాంటిదేనని తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధి లోని అన్ని గ్రామాలకు మంచినీటిని ఏప్రిల్ నెలాఖరులోగా అందిస్తామ న్నారు. ఒకవేళ, కించిత్ ఆలస్యం అయితే మే రెండవ వారం, 14వ తేదీ నా పుట్టిన రోజు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నన్ను కొట్టిం చిన రోజు నాటికి నా స్వచ్ఛ్ సంకల్పాన్ని నెరవేర్చుతానని తెలిపారు.

అన్ని గ్రామాలలో మైక్రో ఫిల్టర్లు ఏర్పాటుచేసి , మంచినీటిని సరఫరా చేయడం తన ధ్యేయమని తెలిపారు . గ్రామీణ నీటిపారుదల శాఖ మంత్రి గా పవన్ కళ్యాణ్ బాధ్యతలను చేపట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఏళ్ళ తరబడిగా ఉన్న పెండింగ్ బిల్లులను కూడా చెల్లించడం జరిగిందన్నారు.

ఒకవైపు దాతల విరాళాలతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వ సౌజన్యంతో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందేలా చూస్తూ... ఇంటింటికి పైప్ లైన్ ద్వారా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. మంచినీటి ప్రజలకు అందించడమే తన మొదటి ప్రాధాన్యతన్న రఘురామకృష్ణం రాజు, ఇది కూడా ఒక రకమైన పీ 4 కార్యక్రమమేనని అన్నారు.

### చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 అనేది ఒక వినూత్నమైన కార్యక్రమం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ 4 అనేది ఒక వినూత్నమైన కార్యక్రమమని రఘురామకృష్ణంరాజు తెలిపారు. అయితే పీ 4 లాంటిదే, ఉండి నియోజకవర్గంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ కోసం తాము చేపట్టిన కార్యక్రమమని వెల్లడించారు. పీ 4 కార్యక్రమంలో కేవలం ప్రభుత్వం అనుసంధాన కర్త మాత్రమేనన్న ఆయన, భగవంతుడికి భక్తుడికి మధ్య అంబికా దర్బార్ అనుసంధాన కర్త అన్నట్టు గా ఇక్కడ ప్రభుత్వం పాత్ర కూడా అంతేనని చెప్పారు.

కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో ప్రభుత్వ నిధులు ఒక పార్ట్ ఆఫ్ ది హోల్ చైన్ అని పేర్కొన్న రఘురామ కృష్ణంరాజు, ప్రజల సహకారం సం పార్ట్ ఆఫ్ ది హోల్ చైన్ అని తెలిపారు. ఇక నా మిత్రుల సహకారం, వారి కంపెనీల సి ఎస్ ఆర్ నిధులు, బాగా లాభాలను ఆర్జించే కేంద్ర











ప్రభుత్వరంగ సంస్థల నుంచి కూడా సిఎస్ఆర్ నిధులను సేకరించి కమ్యూనిటీ డెవలప్మెంట్ చేయడం జరిగిందన్నారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వద్దకు సిఎస్ఆర్ నిధుల కోసం వెళ్ళినప్పుడు, తాము చేపట్టబోయే ప్రాజెక్టు రిపోర్ట్ తీసుకు వెళ్లి వారిని ఒప్పించి నిధులను తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా అంతిమంగా ప్రజలే లబ్ధిదారులన్న రఘురామకృష్ణం రాజు, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన జన్మభూమి కార్యక్రమం స్ఫూర్తితో పది నెలల క్రితమే ఈ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉగాది రోజున తీసుకువచ్చిన పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకులను గుర్తించి, సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధికి వారు చొరవ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ లో భాగంగా స్కూళ్లను చక్కగా అభివృద్ధి చేసి, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అదనపు తరగతి గదులు నిర్మించడంతోపాటు క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసినట్లుగా తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధిలోని 24 జిల్లా పరిషత్ పాఠశాలలలో భాగంగా 15 పాఠశాలలను ఎంపిక చేసి దాతల సహకారంతో లాబొరేటరీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

వేసవి సెలవులు ముగిసి తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోలజీ, కంప్యూటర్ ఎడ్యుకేషన్ లాంటి లాబొరేటరీలను జిల్లా పరిషత్ సహకారంతోపాటు, దాతల సహకారంతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించినట్లుగా వెల్లడించారు.

### పదిమంది మాత్రమే బతకటం కాదు... లక్ష మంది ఆరోగ్యంగా ఉండాలి

చేపల చెరువు వ్యర్థాలను మంచినీటి కాలువలలో కలుపకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసుకుంటున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఇన్నాళ్లు చేపల చెరువుల రైతులు విచ్చలవిడిగా కాలువలలో వ్యర్థాలను కలిపే వారిని, అటువంటి వారికి ప్రస్తుతం చేపడుతున్న కట్టుదిట్టమైన చర్యలు అసంతృప్తికి గురి చేయడం సహజమేనని అన్నారు. కేవలం పదిమంది బ్రతకడమే కాదని, లక్షమంది చక్కటి ఆరోగ్యంతో ఉండాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు.

నేను ఒక్కడినే మినరల్ వాటర్ కొనుక్కొని తాగడం కాదని, ప్రజలందరికీ కూడా చక్కటి నీరు అందించాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. ప్రజలందరికీ చక్కటి నీరు అందించాలంటే... నీటిని కలుషితం చేసే వారి తీరు మారాలని రఘురామ కృష్ణంరాజు అన్నారు. నీటిని కలుషితం చేయకుండా ఉండడానికి కొన్ని నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని, వాటిని కచ్చితంగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాలువలలో చేపల చెరువుల వ్యర్థాలను కలపడమే కాకుండా, కొన్ని చోట్ల మనుషుల వ్యర్థాలను కూడా కలుపుతున్నారన్నారు.

కాలువ గట్టులలో గుడిసెలు వేసుకున్న వారు మీడియా పబ్లిసిటీ కోసం రాజుగారు చాలా క్రూరంగా పేదల ఇళ్లను తీసేస్తున్నారని తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు.

కాలువలు, చెరువుల గట్లపై గుడిసెలు వేసుకున్న వారికి ప్రత్యామ్నాయ ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, మూడు లక్షల రూపాయల గ్రాంట్ కూడా ఇచ్చిన తర్వాతే వారి గుడిసెలను తొలగించడం జరుగుతోందన్నారు. ఇంటి స్థలం, గ్రాంట్ ఇచ్చిన తర్వాత కూడా గుడిసెలు తీసివేయకపోతే కఠినంగా ఉండక తప్పదన్నారు.

ఊపిరి లేకపోతే కొన్ని నిమిషాల పాటు మనం ఎలాగైతే బ్రతకలేమో, అలాగే స్వచ్ఛమైన నీరు లేకపోతే ఉద్దానంలో కిడ్నీ సమస్యల తలెత్తినట్లుగానే, ఇక్కడ అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజల అనారోగ్యానికి కాలుష్యకారకమైన నీళ్లు కూడా ఒక కారణమేనని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

### చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాను... ఎవరు ఆపినా ఆగను

పదిమంది పది రోజులపాటు ఇబ్బందిపడిన, లక్షమంది జీవితాంతం సుఖంగా ఆరోగ్యంగా ఉండాలన్నదే నా సిద్ధాంతమని రఘురామకృష్ణం రాజు స్పష్టం చేశారు. ఈ విషయంలో చాలా స్ట్రిక్ట్ గా ఉంటానని, ఎవరు ఆపినా ఆగనని తేల్చి చెప్పారు. చాలామంది నన్ను నువ్వేమీ రాజకీయ నాయకుడివని... ఆ 10 ఓట్లు నీకు పడవు అని అంటుంటారని కానీ ప్రజలంతా సంతోషంగా ఉంటే వాటంత అవే ఓట్లు వస్తాయని నా నమ్మకం అని తెలిపారు. సోషల్ మీడియాలోనూ కొంతమంది నేను చెప్పిన మాటలను వక్రీకరించి తప్పుగా ప్రచారం చేశారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. రాజుగారు మీ ఓట్లు అక్కరలేదని అన్నారని వైసీపీ నేతలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం జరిగిందని... మంచిదే నేనేమీ బాధపడనని, నేను చేసేది ప్రజా సంక్షేమం కోసం అని, ఆ పది ఓట్ల కోసం కాదని స్పష్టం చేశారు. రాజుగారు ఇలా మాట్లాడారని ట్రోల్ చేస్తున్నవారికి నేను చెప్పేది ఒకటేనని ... మేము ఓటు వేయమని అన్న వారితో పర్వాలేదు, కొద్దిమంది ఓట్లు వేయకపోయినా లక్షల మంది సంక్షేమం కోసం, కొద్దిమంది కొన్ని రోజులు ఇబ్బంది పడ్డ దానివల్ల సమాజానికి మంచే జరుగుతుందనేది నా ఉద్దేశ్యం అని చెప్పారు.

అయితే నేను చెప్పిన విషయాన్ని కొద్దిమంది అపార్థం చేసుకున్నారని, అందుకే ఈ వివరణ ఇస్తున్నట్లుగా రఘురామకృష్ణం రాజు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ఒకరిద్దరు మనుషుల మనసు కష్టపెట్టాల్సి వస్తుందని, ఆ తర్వాత వారు కూడా అర్థం చేసుకుంటారని చెప్పారు.

### ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తామని చెప్పిన నారా లోకేష్

మూడు నాలుగేళ్లలో ప్రభుత్వ పాఠశాలలో సీట్లు కావాలని ఎమ్మెల్యేల చుట్టూ రికమండేషన్ల కోసం తిరిగే విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అసెంబ్లీలో నారా లోకేష్ చెప్పారని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. అటువంటి మార్పు ప్రభుత్వ పాఠశాలలలో వచ్చేవరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా సమాజంలోని ధనవంతులు అట్టడుగున ఉన్న దత్తత కుటుంబాలలోని పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సమాజంలోని 10 శాతం మంది ధనవంతులు , అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను దత్తత తీసుకొని వారి బాగోగులను చూడడమే చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పి4 విధానంలోని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యతో పాటు వైద్యం ఎంతో ముఖ్యమన్న ఆయన, జిల్లాకు ఒక మెడికల్ కాలేజి దానికి అనుసంధానంగా వెయ్యి పడకల ఆసుపత్రి వస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలలో ఎంతో చేయగలదని, అప్పటివరకు సమాజంలో అట్టడుగున ఉన్నవారికి ధనవంతులు చేయూతనివ్వాలన్నారు. దత్తత కుటుంబాలలోని పిల్లల విద్య, పెద్దల ఉపాధి అవకాశాల కోసం, తమ కుటుంబ సభ్యుల విద్యా ఉపాధి అవకాశాల కోసం పరితపించినట్లుగానే, పరితపించి వారిని వృద్ధిలోకి తీసుకురావాలన్నారు. ఈ విధానం గత దశాబ్దాలు, శతాబ్దాల క్రితం నుంచి ఉన్నదేనని గుర్తు చేశారు . పూర్వం వారాల అబ్బాయి అనే విధానం ఉండేదని, ఎవరైనా చదువుకోవాలనుకున్న వారికి తమ ఇంటి అరుగుపై ఒకరోజు ఒకరు, మరొక రోజు ఇంకొకరు అన్ని సమకూర్చేవారని గుర్తు చేశారు. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి సామాజిక ధర్మం పాటించే విధంగా చంద్రబాబు నాయుడు తిరిగి పీ 4 అనే విధానాన్ని తీసుకువచ్చారన్నారు.

ఉండి నియోజకవర్గంలో తాను చేస్తున్న దాని కన్నా పీ 4 విధానం నెక్స్ట్ లెవెల్ అని ఆయన చెప్పారు. మన చుట్టూ ఉన్న సమాజంలో మనకు ఏమేమి లేవో, వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కలుషిత జలాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఇటీవల ఫోటో కొట్టు ప్రైజ్ పట్టు అని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క ఫిర్యాదు అందలేదని ఆయన తెలిపారు. కాలువల వద్ద ఎవరైనా చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పడేశారేమో వారిపై చర్యలు తీసుకోవాలని వెళ్లి చూడడం జరిగిందన్నారు. ఏ ఒక్కరు కూడా కొత్తగా కాలువల వద్ద చెత్త వేసిన దాఖలాలు లేవన్నారు.

ప్రజల్లోనూ చైతన్యం వస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధంపై కూడా ప్రజల్లో అవగాహన తీసుకురావలసిన అవసరం ఉందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ప్లాస్టిక్ రహిత బాటిళ్ల వినియోగానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీకారం చుట్టారని, ఇప్పుడు భీమవరంలోని తన క్యాంపు కార్యాలయాన్ని కూడా ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లుగా తెలిపారు.

తాను కూడా ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగించకుండా, గాజు బాటిల్ ను వినియోగిస్తున్నట్లుగా తాను ఉపయోగిస్తున్న గాజు బాటిల్ ను మీడియా ప్రతినిధుల ముందు రఘురామకృష్ణం రాజు ప్రదర్శించారు.

### పగడాల ప్రవీణ్ మరణాన్ని ఒక మతంపై దాడిగా చిత్రీకరించడం దురదృష్టకరం

పాస్టర్ పగడాల ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లుగా నిన్న, ఈరోజు పత్రికలలో చూశామని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఆయన ఒక పాస్టర్ కావచ్చు ఆ వృత్తి వరకు ఆయన న్యాయమే చేసి ఉండవచ్చు. మద్యం పుచ్చుకొని ద్విచక్ర వాహనం నడపడం నేరం. ఒక నేరానికి పాల్పడి రోడ్డు ప్రమాదంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ చని పోయినట్లుగా పత్రికల్లో చూసాం.

ఆయన రెండు చోట్ల మద్యాన్ని కొనుగోలు చేసి, మద్యం షాపులకు ఫోన్ పే ద్వారా బిల్లును చెల్లించినట్టు గా వీడియో ఆధారాలు ఉన్నాయి. ఆ వీడియో ఆధారాలు పత్రికల్లో రాకముందే, సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే పగడాల ప్రవీణ్ మృతిని ఒక మతంపై జరిగిన దాడిగా చిత్రీకరించాలన్న ప్రయత్నం చేయటం దురదృష్టకరమని రఘురామ కృష్ణంరాజు అన్నారు. రాష్ట్రంలో అధికారిక జనాభా లెక్కల ప్రకారం బీసీసీ కి చెందిన క్రిస్టియన్లు కేవలం రెండు శాతం మంది మాత్రమేనని, ప్రస్తుతం నిర్వహిస్తున్న శాంతి సంతాప సభలలో అంతకుమించి పాల్గొంటున్నారన్నారు.

ఈ లెక్కన అధికారిక జనాభా లెక్కలు తప్పేమోనని ఆయన అన్నారు. ఒక మనిషి చనిపోయినప్పుడు ఎవరైనా బాధపడతారని, ఒక వ్యక్తి వ్యసనం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, అది మరొక మతం వారు చేసిన హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని అన్నారు. రేపో, మాపో పూర్తి వివరాలు తెలుస్తాయని అప్పుడు మరింత వివరంగా మాట్లాడుకుందామని చెప్పారు. మత విద్వేషాలతో ప్రజల్ని రెచ్చగొట్టాలని చూడడం దారుణమన్న ఆయన, కలిసిమెలిసి ఉంటున్న ప్రజల మధ్య మతం చిచ్చు రగిలించే విధంగా శాంతి పేరిట అశాంతి సృష్టించి, మౌన దీక్ష పేరుతో ఇంత తీవ్రంగా నిరసనలు వ్యక్తం చేయడం అత్యంత బాధాకరమని అన్నారు.

పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని మా దేవుడిని కూడా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఆయన ఆత్మ శాంతి కోసం అందరం ప్రార్థిద్దామని, యాక్సిడెంట్ కావాలని ఎవరూ చేసుకోరని, ఆ సంఘటనను ఇతర మతస్తుల పైకి తోసి దాన్ని తమకు అనుకూలంగా వాడుకోవాలని కొన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయని రఘురామకృష్ణం రాజు మండిపడ్డారు.

### ఏడు, 8 తేదీలలో విచారణకు హాజరుకావాలని ప్రభావతికి ఆదేశించిన న్యాయస్థానం

కస్టోడియల్ టార్చర్ కేసు విచారణలో భాగంగా ఈనెల 7 8వ తేదీలలో జరగనున్న విచారణకు హాజరుకావాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరిండెంట్ ప్రభావతిని సుప్రీం కోర్టు ఆదేశించినట్టుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రభావతి దొంగ నివేదికలను ఇచ్చింది... చేయలేనన్ని తప్పులను చేసింది. ఆరోజు విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లు 164 స్టేట్మెంట్ ఇచ్చారు. ఈ విషయాన్ని న్యాయస్థానం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలను వినిపించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్ర తీసుకు వెళ్లారు. ప్రభావతికి వయసు అయిపోయిందట... ఇప్పుడు ఆమె ఏమీ చెప్పడం లేదు . మౌనమే ఆమె సమాధానమయింది.

ఈ కేసును న్యాయస్థానం 15వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఈ కేసులోని మరో కీలక వ్యక్తి సునీల్ నాయక్ బీహార్ లో దాక్కున్నాడు. విచారణకు హాజరు కావడం లేదు. బీహార్ నుంచి సునీల్ నాయక్ వస్తాడా?, లేకపోతే ఈ అధికారులే అక్కడకు వెళ్లి విచారిస్తారా?... సునీల్ నాయక్ విచారణకు హాజరు కాక తప్పదు. నన్ను హత్య చేయడానికి చేసిన కుట్రలో అతడి పాత్ర కీలకం. అలాగే అప్పుడు గుంటూరు జిల్లా కలెక్టర్‌గా వ్యవహరించిన వివేక్ యాదవ్ ను ఎప్పుడు విచారణకు పిలుస్తారో తెలియదు. ఇప్పటికైనా ప్రభావతి తన తప్పును తెలుసుకొని నిజం చెబుతుందా?,

లేకపోతే ఆమె నిజం చెప్పలేదని కోర్టు తెలుసుకునే విధంగా చేస్తుందా?? అన్నది చూడాలి.

ఈ కేసులో A1 నిందితుడుగా ఉన్న పీవీ సునీల్ కుమార్ ప్రస్తుతం సైలెంట్ అయిపోయాడు. అతడు పై ఏసీబీ కేసు నడుస్తోంది. ప్రస్తుతం నా కస్టోడియల్ టార్చర్ కేసు నిదానంగా కొనసాగు తున్న సజావుగానే సాగుతోందని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

## జర్మనీ యువతిపై సామూహిక అత్యాచారం

- **తనపై ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారని మహిళ ఫిర్యాదు**
- **మీర్‌పేటలో రాత్రి వేళ దారుణం**
- **కారులోనే మహిళపై సామూహిక అత్యాచారం**
- **లేని 'రాజధాని'**

**హైదరాబాద్:** రాష్ట్ర రాజధాని నగరం పేరు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో మార్మోగుతోంది. ప్రపంచంలో బడా సంస్థలన్నీ రాజధానికి తరలివస్తున్నాయని పాలకులు సగర్వంగా ప్రచారం చేసుకుంటున్నారు. కొత్తగా ఏఐ అదనపు ప్రచార వస్తువుగా మారింది. వచ్చి పోయే పెట్టుబడి దారులతో పత్రికల్లో ప్రచారం హోరెత్తు తోంది. కానీ..



మరోవైపు మహిళలకు 'రక్షణలేని రాజధాని'గా మారుతున్న ఆందోళన . నడిరోడ్డునే కత్తులతో కిరాత కంగా పొడిచి, దర్జాగా పోలీసులకు లొంగిపోతున్న అరాచక దృశ్యాలు. ఇంకోవైపు మహిళలు రాత్రివేళ సురక్షితంగా ఇంటికి చేరకుండా, మధ్యలోనే అత్యాచారాలకు గురవుతున్న విషాద ఘటనలు.

తాజాగా ఒక విదేశీ యువతిపై ముగ్గురు ముష్కరులు జరిపిన సామూహిక అత్యాచార ఘటన అంతర్జాతీయ స్థాయిలో రాజధాని పరువు తీసింది. జర్మనీకి చెందిన ఓ యువతి తనపై ముగ్గురు కిరాతకలు సామూహిక అత్యాచారం చేశారంటూ ఫిర్యాదు చేసిన వైనం, రాజధాని నగరంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయన్న దానికి ఓ ప్రమాదకర సంకేతం.ఆటోల్లో అత్యాచారం చేస్తున్న ముష్కర మూకలు, ఇప్పుడు బరితెగించి కిడ్నాపులు చేసి, కారులో అత్యాచారం చేసే ప్రమాదకర స్థాయికి చేరారు. మరి తప్పెవరిది? శిక్ష ఎవరికి.. ఎప్పుడు?.. ఇదే ఇప్పుడు మహిళా లోకం ముఖ్యమంత్రిపై సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు. ఎందుకంటే.. హోంమంత్రి కూడా ముఖ్యమంత్రే కాబట్టి!

హైదరాబాద్‌లో విదేశీ యువతిపై ముగ్గురు యువకులు అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిన్న రాత్రి మీర్ పేట ప్రాంతంలో జర్మనీకి చెందిన యువతి నడుచుకుంటూ వెళుతోంది. ఆమెపై కన్నేసిన ముగ్గురు యువకులు.. లిఫ్ట్ ఇస్తామని నమ్మించి ఆమెను మీర్‌పేట మందమల్లమ్మ సెంటర్‌లో కారులోకి ఎక్కించుకున్నారు. ఆ తర్వాత కారులో తిప్పుతూ ఆమెపై ఒకరి తర్వాత మరొకరు అత్యాచారం చేశారు. అనంతరం ఆమెను అక్కడి నిర్మానుష్య ప్రదేశంలో వదిలేసి వెళ్లారు. జరిగిన ఘటనపై బాధితురాలు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, ఏప్రిల్ 2025



## మారిన యూపీఐ, మినిమం బ్యాలెన్స్ రూల్స్

ప్రతి నెల మాదిరిగానే ఈనెల మొదటి తేదీ నుంచి అనేక ఆర్థిక అంశాలకు సంబంధించిన కీలక మార్పులు నేడు అమలులోకి వస్తున్నాయి. అయితే ఇవి ప్రజల ఆర్థిక అంశాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయాన్ని ప్రస్తుతం మనం గమనిద్దాం.

ముందుగా యూపీఐ చెల్లింపుదారుల భద్రత, రక్షణ కోసం తీసుకురాబడిన మార్పుల గురించి తెలుసుకుందాం. యూపీఐ వ్యవస్థను పర్యవేక్షించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూపీఐ చెల్లింపుల విషయంలో కీలక మార్పులను ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తీసుకొచ్చింది.

దీని ప్రకారం డీయాక్టివేట్ అయిన మొబైల్ నంబర్లకు లింక్ చేయబడిన యూపీఐ ఐడీలను డీయాక్టివేట్ చేసే రూల్స్ అమలులోకి వస్తున్నాయి. అలాగే యూపీఐ లావాదేవీల కోసం చాలా కాలంగా తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించని వినియోగదారులు, యాక్సెస్ కోల్పోకుండా ఉండటానికి ఏప్రిల్ 1 లోపు తమ బ్యాంకు వివరాలను అప్‌డేట్ చేయాలని సూచించింది.

భద్రతను పెంచటంతో పాటు యూపీఐ ఐడీల అక్రమ వినియోగాన్ని నివారించటానికి బ్యాంకుతో పాటు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి థర్డ్-పార్టీ యూపీఐ ప్రొవైడర్లు వినియోగం లేని నంబర్‌లను దశలవారీగా తొలగించాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆదేశించింది.

ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా అనేక బ్యాంకులు తమ కస్టమర్లకు సేవింగ్స్, కరెంట్ ఖాతాల్లో కనీసం నిల్వ చేయాల్సిన బ్యాలెన్స్ పరిమితులను ఏప్రిల్ 1 నుంచి మార్చుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి సంస్థలు మార్పులను చేపడుతున్నాయి. వీటిని పాటించని ఖాతాదారుల నుంచి మినిమం బ్యాలెన్స్




కలిగిలేనందుకు పెనాల్టీలు వసూలు చేస్తాయి.

అలాగే ఏటీఎం లావాదేవీల రుసుములకు సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వు బ్యాంక్ మార్పులు చేపట్టింది. అంటే ఉచిత పరిమితి, ప్రతి లావాదేవీకి గరిష్టంగా అనుమతించదగిన ఛార్జ్ మార్పులు జరిగాయి. దీనికి అనుగుణంగా దేశంలోని బ్యాంకులు నెలకు అనుమతించే ఉచిత ఏటీఎం ఉపసంహరణల సంఖ్యను తగ్గించాయి.

ముఖ్యంగా ఇప్పుడు వినియోగదారులు ఇతర బ్యాంకు ATMలలో ప్రతి నెలా మూడు ఉచిత ఉపసంహరణలను మాత్రమే అనుమతిస్తారు. ఈ లిమిట్ దాటి చేసే ట్రాన్సాక్షన్లకు లావాదేవీకి రూ. 20 నుంచి రూ. 25 వరకు రుసుముగా ఉండనుంది.

### కోటి మంది లబ్ధిదారుల లక్ష్యంగా...

## దీపం-2 రెండో విడత ప్రారంభం!

- అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, మహానాడు:** కోటి మంది లబ్ధిదారులు దాటే విధంగా రెండో విడత దీపం-2 పథకాన్ని రాష్ట్రంలో మంగళవారం నుండి ప్రారంభించామని, అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంగళవారం మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రప్రథమంగా నెరవేర్చిన హామీ దీపం-2 అని, ఈ పథకాన్ని గత ఏడాది అక్టోబరు 31 న దీపావళి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్ఛాపురంలో ప్రారంభించారని తెలిపారు. ఈ పథకాన్ని పెద్ద ఎత్తున 99.03 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారని, దాదాపు రూ.760 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోని నేరుగా జమ చేసినట్టు తెలిపారు. ఈ మూడు మాసాల కాలంలో అదనంగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్లు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. రెండో విడత దీపం-2 పథకాన్ని నేటి నుండి అమలు చేస్తున్నామని, ఈకేవైసీ, అర్హత విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా వాట్సాప్, ఆన్లైన్ ద్వారా వెంటనే వాటిని నివృత్తి పర్చుకునే వెసులుబాటు కల్పించినట్టు తెలిపారు.

సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మొత్తం 4,24,59,028 మంది లబ్ధిదారులకు గాను ఇప్పటి వరకు 93 శాతం అంటే 3,85,74,194 మంది లబ్ధిదారుల ఈకేవైసీ పూర్తి చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశం మేరకు మిగిలిన మూడు శాతాన్ని కూడా ఈ మాసాంతానికల్లా పూర్తి చేస్తామన్నారు. ఈకేవైసీ నమోదు విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకై గ్రామ, వార్డు సచివాలయాల్లోని మొబైల్ యాప్, ఇ-పోస్ మిషన్ ద్వారా ఈకేవైసీ నమోదు చేసుకునే అవకాశాన్ని క్షేత్రస్థాయిలోనే కల్పిస్తున్నట్టు తెలిపారు.

**'భోజనం' కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ**

ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన పథకం కింద నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ ఏడాది జూన్ నుండి 44,394 ప్రభుత్వ పాఠశాలలకు, 3,938 వసతి గృహాలకు నాణ్యమైన సన్నని బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్ తో నెల నెలా కొరియర్ ద్వారా పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఇందుకు ప్రత్యేకించి ఐదు గోదాముల్లో కూడా ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.



**రబీలో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**

నేటి నుండి రబీ సీజన్ ప్రారంభం అయిందని, ఈ రబీలో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు మంత్రి తెలిపారు. కేంద్రం అంచనాల మేరకు రాష్ట్రంలో ఈ రబీలో దాదాపు 13.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్రంలో పండిస్తున్నారని, అందులో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధం అవుతున్నామన్నారు. ఇందు కోసం 2,900 రైతు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆయా కేంద్రాల్లో దాదాపు 12 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నట్టు మంత్రి తెలిపారు.

ఈ ఖరీఫ్ సీజన్‌లో గత ప్రభుత్వ హయాంలో కేవలం 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి, రూ. 6,500 కోట్లను చెల్లించినట్టు తెలిపారు. మొత్తం మీద గతంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం 20 శాతం ఎక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వం 4.95 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం నేటికి 5.60 లక్షల రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కార్డులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన రేషన్ కార్డుల స్థానంలో రైస్ కార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆమోదంతో త్వరలో పంపిణీ చేయనున్నట్టు మంత్రి తెలిపారు. క్యూఆర్ కోడింగ్ కూడా ఈ రైస్ కార్డులకు ఉంటుందన్నారు. అదే విధంగా పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, అందుకు బాధ్యులైన వారిపై పీడీ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు.

కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతి నిబంధనలను సరళీకృతం చేయడం వల్ల తెలంగాణ ప్రభుత్వం కాకినాడ పోర్టు నుండి దాదాపు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి?

- నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటు
- రైతు భరోసా అమలు పై మరోసారి మాట తప్పిన రేవంత్ వైఖరి పట్ల మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం

**హైదరాబాద్:** ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు.

మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి.మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి? దసరాకిస్తమన్నరు, ఇవ్వలేదు. సంక్రాంతికి ఇస్తమ న్నరు, ఇవ్వలేదు. ఉగాదికి ఇస్తామని ఊరించారు. రైతుల్ని ఉసూరుమనిపించారు.

కొత్త సంవత్సరం రైతులకు చేదు అనుభవాన్ని మిగుల్చింది ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు

డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి



నట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడిక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది.

## ఏప్రిల్ 6లోగా కుటుంబ సాధికార సారధుల ప్రక్రియ పూర్తి చెయ్యాలి

- పార్టీ సభ్యత్వ కార్డులు అందజేసిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కుటుంబ సాధికార సారధులు (కె ఎస్ ఎస్) ప్రక్రియ ఈనెల 6 తేదీ లోగా పూర్తిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ నాయకులను ఆదేశించారు. మంగళవారం రామచంద్రపురంలోని



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంగా అధ్యక్షతన రామచంద్రపురం నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కుటుంబ సాధికార సారధుల పేరిట నూతన వ్యవస్థకు శ్రీకారం చుట్టారని, ప్రతి 30 కుటుంబాలకు ఈ సాధికార సారథులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ నియమకాల్లో మహిళలకు కూడా సమ ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

పార్టీను అన్ని రకాలుగా బలోపేతం చేసేందుకు, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా కుటుంబ సాధికార సారధులు వ్యవహరిస్తారన్నారు. అలాగే పార్టీ పంపిన సభ్యత్వ కార్డులు త్వరితగతిన సభ్యులకు అందజేయాలని సూచించారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లా డుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో, సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి సుభాష్ గారి దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## దయ్యాలను బండి ఎక్కించుకున్న కుర్రాళ్లు

- అర్ధరాత్రి యువకులను దారి మళ్లించి ఏడిపించిన వింత ఆకారం
- భయంతో బేజారైన యువకులు
- మచిలీపట్నం రూరల్ ప్రాంతంలో వైరల్ అవుతున్న వీడియో


(ఎన్. జాన్సన్ జాకబ్, మచిలీపట్నం)

సరిగ్గా మూడు రోజుల క్రితం.. సరిగ్గా అమావాస్య రోజున మచిలీపట్నానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక గ్రామానికి చెందిన నల్గురు కుర్రోళ్ళు రెండు బైక్ ల మీద బందరు వెళ్లారు. తమ మిత్రుల వద్ద ఐ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ పొద్దు పోయేవరకు చూశారు.

తాము పందెం కట్టిన క్రికెట్ జట్టు మ్యాచ్ గెలవడంతో తామే ఆ మ్యాచ్ గెలిచినట్లు ఎంతో సంబరపడ్డారు.. ఆ విజయంతో సమీప రెస్టారెంట్లో గొంతువరకు బిర్యానీలు తిని, ఆపై బీర్లు తాగి కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆ నలుగురు తమ ఊరికి మోటార్ సైకిళ్ళ మీద తిరుగు ప్రయాణమయ్యారు.

కొంత దూరం వెళ్లిన తర్వాత ఒక యువతీ రోడ్డు పక్కన నుంచొని ఉంది. తాను ఇంటికి వెళ్లడం ఆలస్యమైందని, ఆటోలు బస్సులు దొరకపోవడంతో ఇలా రోడ్డుపై నిలిచిపోయినట్లు తెలిపింది. తనను బండిమీద లిఫ్ట్ ఇవ్వాల్సిందిగా కోరింది. ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించిహీరోఇజం ప్రదర్శించాలని ఆలోచన పుట్టుకొచ్చింది.

తాను చెప్పిన చోటు దించాలని ఆ ఆ యువతి గోముగా అభ్యర్థించింది. దీంతో ఒక బైక్ పై ఎక్కించుకొని ఆమె చెప్పిన దారిలో




దించేందుకు రెండు బైకులపై ఐదుగురు ప్రయాణించారు. వారు వెళుతున్న దారిలో వింత శబ్దాలతో చెట్ల కొమ్మలు ఊగటం, ఎండిపోయిన ఆకులు నలిగిపోయినట్లు గలగల శబ్దాలు వింత వింత చప్పుళ్ళు రావటం వంటివి ఆ యువకులు గమనించారు.

ఆ రోజు అమావాస్య అన్న సంగతి మరిచిన యువకులు.. నిర్భీతిగా తాము ఎరగని ప్రాంతానికి వెళ్ళిపోతూనే ఉన్నారు.. ఒక్కసారిగా తమ బైకు వెనుక కూర్చొని యువతీ ఆకస్మికంగా అదృశ్యమైంది. ఆ సంగతి గ్రహించిన యువకులు భయంతో గజ గజ వణికిపోతూ, తమ ఊరికి ఎటు వెళ్ళాలో తెలియక తికమకపడుతున్న వారికి ..సరిగ్గా తమ ముందు 20 మీటర్ల దూరంలో తెల్లని దుస్తులతో జుట్టు విరబోసుకొని తమతో ప్రయాణించిన అమ్మాయి ఎదురుగ నుంచొని ఎటువెళ్ళాలో చేతితో దారి చూపిస్తూ సైగ చేయడం గమనించారు.

ఆ నల్గురు యువకులు ఆమె చూపిన దారిలో జిల్లేడు చెట్లు దట్టంగా పెరిగిన డొంక దారిలో ద్విచక్రవాహనాలను ఎటు తీసుకువెళుతున్నామో తెలియని పరిస్థితిలో ఆ దారిలో వేగంగా పరుగులు పెట్టించారు. కొద్ది దూరం వెళ్లేసరికి తమ ఎదురుగా అదే యువతీ ఆకారం మళ్ళీ ఒక్కసారిగా కనబడింది. ఆ రూపాన్ని చూసి కుర్రోళ్ళు విపరీతమైన భయభ్రాంతులకు గురయ్యారు. ఆ తెల్లని ఆకారం చేసే వింత చేష్టలను కంగారు పడుతూనే ఒక యువకుడు ధైర్యం చేసి తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేయడం ప్రారంభించాడు.కనీసం జరిగింది ఏమిటో తమపెద్దవారికి తెలియచేయాలని ఆ నిర్ణయం తీసుకొన్నాడు.

బైకులను ఎంత వేగంగా నడుపుతున్నప్పటికీ తమ గ్రామానికి వెళ్లే దారి కనబడలేదు. ఒక చెట్లతోపు కనబడటంతో తమ బండ్లు దిగారు. వెనువెంటనే మళ్ళీ తెల్లని దుస్తులు ధరించిన యువతీ ప్రత్యక్షం కావడంతో నల్గురు కుర్రోళ్ళు బీతిల్లిపోయారు. తమ ముందు ఆ ఆకారం చెట్ల కొమ్మలపై ఎక్కి కిందకు దూకుతూ వింత విన్యాసాలు చేయసాగింది. ఒకరిద్దరు యువకులు ధైర్యం చేసి ఆ యువతి ముందుకు వెళ్లబోయారు, ఆ యు ఆకారం ఏదో వింత శబ్దాలు చేస్తూ,



విపరీతంగా భయపెట్టే యత్నం చేయసాగింది.

దీంతో తెగించిన ఆ యువకులు తమ బైకులు ఎక్కి ఎటువెళుతున్నామో తెలియకుండా కొద్ది దూరం వేగంగా ప్రయాణించేసరికి ఒక తారు రోడ్డు కనబడింది. బతుకుజీవుడా అనుకొంటూ వేగంగా బైకులను పరుగులు పెట్టించారు..


మళ్ళీ ఓ వింత ఆకారం వెనక్కి తిరిగి పరుగెడుతూ.. బైకుల ముందు మళ్ళీ కనబడటంతో ఆ యువకులు ఒక్కసారిగా భయంతో హడలిపోయారు. ఇంతకు ముందు వీడియో తీసిన యువకుడు..తమను



చంపేసిన పరిస్థితుల్లో తాము ఎలా చనిపోయామో అనే ఆధారం తమ వాళ్లకు కనీసం దొరకాలని ఉద్దేశ్యంతో మళ్ళీ మొబైల్ ఫోన్ తీసి రికార్డింగ్ మొదలుపెట్టాడు.. కీచు శబ్దంతో ఆ ఆకారం ఏదో తమకు చెప్పాలని ప్రయత్నిస్తుందని వారు అంతా గ్రహించారు.







తమతో కొద్ది దూరం వచ్చి మాయమైంది ఆ ఆకారం. సరిగ్గా అప్పుడు సమయం 3 గంటలు అయ్యింది. బ్రహ్మ సమయం ప్రవేశించడంతో ఆ వింత ఆకారం కనబడలేదని గ్రహించారు. ఎలాగోలా వూర్లోకి వచ్చి ఎవరి ఇంటికి వెళ్లిపోయారు. మధ్యాహ్నం మళ్ళీ కలుసుకున్న ఆ నలుగురు మిత్రులు గత రాత్రికి తమకు జరిగిన భయంకర అనుభవం గుర్తు చేసుకొన్నారు.

గత రాత్రి తమకు జరిగిన అనుభవాన్ని వీడియో తీసిన యువకుడి మొబైల్ లో ఆ వీడియోలు చూసి షాక్ కు గురయ్యారు. గతరాత్రి చివరిగా తమ బైకు ముందు వెనక్కి తిరిగి పరుగెడుతూ చెప్పిన మాటలు ఆ యువకులు శ్రద్ధగా విన్నారు " చదువుకొనే వయస్సులో చదువు కొంద్రా.. క్రికెట్ బెట్టింగులు.. సినిమా పిచ్చితో జీవితాలను నాశనం చేసుకోమాకండిరా..దెయ్యాలుగా మారుతారురా... చచ్చిపోయిన తర్వాత దెయ్యాలుగా మారుతారురా..మా లాగా " అంటూ ఆ వింత ఆకారం చెప్పిన సందేశం విని ఆశ్చర్యపోయారు.

గత రాత్రి తాము ఎటువైపు వెళ్ళామో తెలుసుకొనే ప్రయత్నం చేద్దామని కొందరు అంటే..ఏదో మన మీద జాలిపడి ఆ దెయ్యం వదిలిపెట్టింది మరోసారి అటువైపు వెళితే ఖచ్చితంగా ప్రాణాలు పోతాయంటూ మరో ఇద్దరు గట్టిగా వాదించారు. మార్చి 31 వ తేదీ సాయంత్రం గ్రామంలో కొందరికి అంతకు ముందు రోజు జరిగిన అనుభవాన్ని చెప్పారు అంతే, మంగళవారం ఉదయం తమ గ్రామమే కాదు మొత్తం మచిలీపట్నం మండలం మొత్తం గుప్పుమంది.

ఎక్కడ చూసినా నల్గురు యువకులకు ఎదురైనా వింత అనుభవాన్ని చర్చించుకొంటున్నారు. యువకులు ధైర్యం చేసి తీసిన వీడియో క్షణాల్లో వందల షేర్లు అయ్యాయి.పని పాట లేకుండా మచిలీపట్నం వెళ్లి గాలి వేషాలు వేసి అర్ధరాత్రి ఇంటికి చేరుకొనే పలువురిని వారి పెద్దలు ఆ వీడియో చూపి నిలువరించే ప్రయత్నం మొదలుపెట్టారు. నీతి చెప్పే దెయ్యం నిండు ప్రాణాలను ఎలా తీస్తుందిలే అంటూ కొందరు మొండి ధైర్యంతో కూడిన వాదన మొదలుపెట్టారు.

సరిగ్గా ఒక గంట గడిచేసరికి గ్రామంలో కలకలం మొదలైంది. నల్గురు కుర్రోళ్ళు గ్రామంలో ఒక్కసారిగా " ఏప్రిల్ ఫూల్స్ ..ఏప్రిల్ ఫూల్స్ " అంటూ బిగ్గరగా కేకలు పెడుతుంటే.. ఆ గ్రామస్తులకు నవ్వాలో ఏడవాలో తెలియని అయోమయ పరిస్థితీ ఏర్పడింది. అలాగే దెయ్యాలుగా తమ ఫ్రెండ్స్ బాగా నటించారు కదా అని పలువురి వద్ద ఆ నలుగురు కుర్రాళ్ళు అనడంతో గ్రామస్తుల కోపం కట్టలు తెంచుకొంది.

నిజంగా వీళ్ళకి ఏదైనా ఆపద వచ్చినా పట్టించుకోకూడదు అని కసురుకొన్నారు.ఈ తరం కుర్రోళ్ళు మహా వెర్రోళ్ళు అని నిర్ణయించుకొని చేసేదేమీ లేక సరిపెట్టుకున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

11

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ బుధవారం 02, ఏప్రిల్ 2025 ॥




## చిరంజీవి 157లో గ్యాంగ్ వీళ్లే..

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా157 పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చిరంజీవిని ఫుల్ లెంత్ హ్యూమర్ రోల్‌లో ప్రజెంట్ చేయనుంది. అనిల్ రవిపూడి పక్కా ఎంటర్‌టైనర్స్ తెరకెక్కించడంలో ప్రత్యేకమైన పట్టు కలిగిన దర్శకుడు మాత్రమే కాకుండా, సినిమాలను ప్రమోట్ చేయడంలోనూ డిఫరెంట్, క్రియేటివ్ ప్రమోషన్స్ తో అలరిస్తుంటారు. ఇటీవల "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రాన్ని విభిన్నమైన రీతిలో ప్రమోట్ చేసి విజయం సాధించిన అనిల్ రావిపూడి, అదే స్థాయిలో చమెగా157కి కూడా ఇన్నోవేటివ్ ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్‌లో భాగంగా, చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలతో ఒక వినూత్నమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో మెగా అభిమానులకు నోస్టాల్జిక్ అనుభూతిని కలిగించడంతో పాటు, చమెగా157 మూవీ టీంని ఫన్ ఫుల్ గా పరిచయం చేసింది. వీడియో ప్రారంభంలో, దర్శకత్వ విభాగం చిరంజీవి వినోదాత్మక టైమింగ్ చూసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. రచయితలు అజ్జు మహాకాళి, తిరుమల నాగ, ఉపేంద్ర తమ రైటింగ్ తో "డైమాండ్స్"లా పనిచేస్తామని సరదాగా చెప్పారు. రచయిత నారాయణ అయితే అనిల్ రవిపూడి తీసుకునే ప్రతి నిర్ణయాన్ని హిట్లర్ లా ప్రశ్నిస్తానని సరదాగా చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, రచయిత ఎస్. కృష్ణ ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయం అని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ తనను తాను "మేస్త్రీ"గా పేర్కొంటూ ఎంట్రీ ఇచ్చారు. ఎడిటర్ తమ్మిరాజు అవసరం లేని సీన్స్ మాత్రమే కట్ చేస్తానని సరదాగా చెప్పారు. డి.ఓ.పీ సమీర్ రెడ్డి "జెట్ స్పీడ్"లో షూట్ చేస్తానని అన్నారు.



### తెలుగువారు నటించిన పరిపూర్ణమైన

## 'సారంగపాణి జాతకం'

**- దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ**

ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' సినిమా ఏప్రిల్ 18న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, "శివలెంక కృష్ణప్రసాద్ కాంబినేషన్లో ఇది నాకు మూడో సినిమా.

ఆయన నన్ను నమ్ముతారు. ఆ నమ్మకం ఇద్దరిమధ్య కొనసాగుతోంది. 'సారంగపాణి జాతకం' సకుటుంబ సపరివార సమేతంగా మాత్రమే కాకుండా పరకుటుంబ సమేతంగా కూడా చూడదగ్గ చక్కని హాస్యభరిత సినిమా. ప్రియదర్శితో కలసి పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఆయన మంచి కథలను ఎంపిక చేసుకుని సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఆయన సినిమా 'కోర్ట్' చక్కని విజయం సాధించింది. మాకు ఎప్పటి నుంచో పరిచయం వుంది. ఈ సినిమాతో మా ఇద్దరి కాంబినేషన్ కుదిరింది. ప్రియదర్శి తప్ప ఈ సినిమా ఆయనకు టైలర్‌మేడ్‌లా వుంటుంది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ చాలా బాగా చక్కగా నటించింది. ఈ సినిమాలో నాన్ తెలుగు యాక్టర్లు ఎవరూ లేరు. అందరూ తెలుగువారు నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా ఇది. అందరూ ఎవరి డబ్బింగ్ వాళ్ళే చెప్పుకున్నారు. అశోక్‌కుమార్, శ్రీనివాస్ అవసరాల, రీల్స్ చేసే సమీరా భరద్వాజ్, ప్రదీప్.. ఇలాంటి ప్రతిభావంతులైన నటులు నటించారు. సమ్మర్లో విడుదల చేయడం అనేది కృష్ణప్రసాద్ గారు తీసుకున్న సరైన నిర్ణయం. అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆరోగ్యకరమైన హాస్యభరిత సినిమా ఇది. ఈ సినిమా చూసేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల కళ్ళకు, చెవులకు చేతులు అడ్డు పెట్టాల్సిన అవసరం లేదు" అన్నారు.



## సాయి కుమార్‌కు సత్కారం

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ఇండస్ట్రీలోకి వచ్చి యాభై ఏళ్లు గడిచిన సంగతి తెలిసిందే. నటుడిగా కెరీర్ ప్రారంభించి యాభై ఏళ్లు గడిచినా వరుసగా సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులతో సాయి కుమార్ దూసుకుపోతున్నారు. కమిటీ కుర్రోళ్లు, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, కోర్ట్ అంటూ ఇలా ఎన్నెన్నో బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పిస్తున్నారు. అలాంటి సాయి కుమార్‌ను పూణెలోని ప్రముఖ ఆంధ్ర సంఘం ఘనంగా సత్కరించింది.

1941లో పూణెలో పెట్టిన ఈ ఆంధ్ర సంఘం ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే. అంతటి ప్రముఖ సంస్థ సాయి కుమార్ గారిని ఉగాది సందర్భంగా సత్కరించింది.

50 ఏళ్లుగా కళామతల్లికి సేవలు అందిస్తున్న సాయి కుమార్ గారిని, ఆయన సతీమణి సురేఖ గారిని సత్కరించారు. అంతే కాకుండా సాయి కుమార్ గారిని ' అభినయ వాచస్పతి' అనే అవార్డుతో సన్మానించారు. ఆంధ్ర సంఘం లాంటి సంస్థ తనను ఇలా సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని సాయి కుమార్ అన్నారు. సాయి కుమార్ ప్రస్తుతం కన్నడ, తెలుగు, తమిళ భాషల్లో ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉన్నారు.

### మరోసారి స్వింగ్‌జర


## అంటున్న మిల్కీబ్యూటీ


మిల్కీ బ్యూటీ తమన్నా సినీ కెరీర్ ప్రారంభించి రెండు దశాబ్దాలు అవుతోంది. కెరీర్ ఆరంభంలో తమన్నా ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ హ్యాపీడేస్ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. సీనియర్ స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించిన అరుదైన ఘనత ఈ అమ్మడికి దక్కింది. అత్యధికంగా స్టార్ హీరోల సినిమాల్లో నటించిన రికార్డ్ తమన్నా పేరున ఉంటుంది అనడంలో సందేహం లేదు. మిల్కీ బ్యూటీ తమన్నా ప్రస్తుతం కెరీర్ పరంగా కాస్త స్లో అయింది. హీరోయిన్‌గా ఆఫర్లు తగ్గినప్పటికీ ఆమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో బిజీ బిజీగానే ఉంటుంది. ముఖ్యంగా ఈమె ప్రత్యేక పాత్రలతో, ఐటెం సాంగ్స్‌తో అలరిస్తోంది. వైరల్ తమన్నా కెరీర్ ఆరంభం నుంచి కూడా గ్లామర్ పాత్రలకు ఓకే చెబుతూ వచ్చింది. ఆమె కెరీర్ పరంగా ఫుల్ జోష్‌లో ఉన్న సమయంలోనూ ఐటెం సాంగ్స్ చేయడం ద్వారా మాస్ ఆడియన్స్‌ను అలరించేందుకు ప్రయత్నించింది.



## 'చైనా పీస్'గా నిహాల్ కోధాటి

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. మేకర్స్ వాలి పాత్రలో నిహాల్ కోధాటి ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. నిహాల్ ని ఇంటెన్స్ లుక్ లో ప్రజెంట్ చేసి ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ సురేష్ రగుతు అందిస్తుండగా సంగీతం కార్తీక్ రోడ్రిగ్జ్ సమకూరుస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు.





## ఆకట్టుకుంటున్న ఓరి పిల్లడా సాంగ్

తెలుగు సినీ, మ్యూజిక్ లవర్స్ టేస్ట్ మారుతుంది. క్లాస్ మ్యూజిక్, ఇప్పుడు బోర్ కొడుతోంది. పాప్ సాంగ్స్ కన్నా, ఫోక్ సాంగ్స్ మీద మనసుపారేసుకుంటున్నారు జనాలు. పార్టీ సాంగ్స్ కన్నా మసాలా బీట్స్ కే ఎక్కువ ఎట్రాక్ట్ అవుతున్నారు ఆడియన్స్. అందుకే ఈ మధ్య కంపోజర్స్ అందరూ ఫోక్ మీద కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఇప్పుడు మన మ్యూజిషియన్స్ మాస్ మసాలా బీట్స్ మీద బాగా కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఆడియన్స్ లో కాస్త జోష్ నింపేందుకు ఫోక్ మీద ఫోకస్ చేస్తున్నారు. స్టార్ హీరోలు కూడా తమ సినిమాల్లో ఫోక్ సాంగ్స్ ఉండేలా చూసుకుంటున్నారు. తాజాగా వెంకీ రొంపెల్లి నాయకుడిగా శిల్పా యాదవ్ నాయికగా ఓరి పిల్లడా అంటూ సాగుతున్న ఒక సాంగ్ రిలీజ్ చేశారు. జేహెచ్‌ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నోమిక నిర్మాతగా వ్యవహరించిన ఈ సాంగ్‌ని గాయత్రి ఆలపించారు. అర్మాన్ మెరుగు లిరిక్స్ అందించడంతో పాటు సంగీతం అందించిన ఈ సాంగ్ కి కమ్లీ పటేల్ కెమెరా హ్యాండిల్ చేయగా నమృత్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించారు.

### డిఫరెంట్ జానర్స్‌లో సాగే ఇంటెన్స్

## లవ్ స్టోరీ 28°C - సాయి అభిషేక్

ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీ మూవీ 28°Cతో ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇస్తున్నారు యువ నిర్మాత సాయి అభిషేక్. ఆయన వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నవీన్ చంద్ర, షాలినీ వడ్నికట్టి హీరో హీరోయిన్లుగా ఈ సినిమాను నిర్మించారు. "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ తన మొదటి సినిమాగా 28°Cరూపొందించారు. ఈ సినిమా ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో 28°C మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాత సాయి అభిషేక్.



నేను, డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ క్లోజ్ ఫ్రెండ్స్. మూవీస్ మీద మా ఇద్దరికీ ప్యాషన్ ఉండేది. అనిల్ క్షణం సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో జాయిన్ అయ్యాడు. నేను కూడా డైరెక్షన్ వైపు ప్రయత్నాలు చేశాను. కొద్ది రోజుల తర్వాత మనమే కలిసి మూవీ చేద్దామని నేను, అనిల్ నిర్ణయించుకున్నాం. 28°C అనే టెంపరేచర్ పాయింట్ తో అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ ఇంప్రెస్ చేసింది. ప్రేక్షకులకు కూడా ఇది కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకంతో మూవీ స్టార్ట్ చేశాం.

మొదట ఈ మూవీకి వేరే హీరోలను అనుకున్నా, నవీన్ చంద్రకే బాగుంటుందనే నిర్ణయించాం. ఈ మూవీకి ఫస్ట్ అనుకున్న హీరోయిన్ అంజలి. కొంత ట్రెండీగా కొత్త ఫేస్ ఉంటే బాగుంటుందని షాలినీని తీసుకున్నాం. వైజాగ్ లో షూటింగ్ స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి గోవా, ఆ తర్వాత జార్జియా వెళ్లాం. ప్రొడక్షన్ విషయంలో రాజీ పడకుండా హై క్వాలిటీతో మూవీ చేశాం. సినిమా కంటెంట్ మీద మా టీమ్ అందరికీ మంచి నమ్మకం ఉండేది.

2019లోనే 28°Cమూవీ రెడీ అయ్యింది. 2020 మేలో రిలీజ్ చేయాలని అనుకున్నాం. కరోనా పాండమిక్ వల్ల థియేటర్స్ లో రిలీజ్ చేయడం కుదరలేదు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా ఈ ప్లాట్ ఫామ్స్ కు ఇంత డిమాండ్ ఏర్పడుతుందని అప్పుడు ఊహించలేదు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం సినిమా కదా థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలనే కోరిక ఉండేది. నా కో ప్రొడ్యూసర్స్, అనిల్, టీమ్ అందరితో డిస్కస్ చేశాక వాళ్ల సపోర్ట్ తో థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలని పట్టుదలగా వేచి చూశాం. కొద్దిరోజుల్లో అంతా మామూలుగా అవుతుందని అనుకుంటే, అది కొన్ని నెలల పాటు సాగింది. అలా మా మూవీ రిలీజ్ ఆలస్యమైంది. వంశీ నందిపాటి గారి ఇనిషేటివ్ తో ఈ నెల 4న మా 28°C సినిమాను థియేట్రికల్‌గా రిలీజ్ చేయబోతున్నాం.

### లవ్ యువర్ ఫాదర్ ఫస్ట్

## టికెట్ కొన్న కిషన్ రెడ్డి

తాజాగా విడుదలైన LYF - Love Your Father మూవీ ట్రైలర్ ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచింది. చూస్తుంటే తండ్రి–కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించినట్లు కనిపిస్తుంది. SP చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి. ఏప్రిల్ 4న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తోనే దృష్టిని ఆకర్షించింది. ప్రేక్షకుల నుంచి భారీ స్పందన రాబట్టిన LYF ట్రైలర్ రాజకీయ నాయకులని కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. తాజాగా LYF సినిమా ట్రైలర్ ని ఫేమస్ పొలిటికల్ లీడర్, BJP నేత అయిన శ్రీ కిషన్ రెడ్డి గారు చూడటం జరిగింది. ఈ ట్రైలర్ ని చూసి ఆయన చాలా ఆశ్చర్యపోయారు. మూవీ టీం మొత్తాన్ని అభినందించారు. ట్రైలర్ చాలా బాగుందని ముఖ్యంగా అందులోని కాశీ విజువల్స్ తనని ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ట్రైలర్ వీక్షించిన కిషన్ రెడ్డి గారు కచ్చితంగా ఈ సినిమా చరిత్రలో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని కొనియా డారు. LYF ట్రైలర్‌కి ఎంతగానో ఆకర్షితులైన కిషన్ రెడ్డి ఈ సినిమా ఫస్ట్ టికెట్‌ని కొన్నారు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరు కుంటూ మూవీ టీం అందరికీ తన బెస్ట్ విశేష్ తెలిపారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144